15–5–1992 శుక్రవారం 12 పేజీలు సంపుటి :63 సంచిక :19 విడిప్రతి : రు. 1.50 లు

Regd. No. H.N.L. 18

జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

ప్రతికూలతల మధ్య ప్రతిష్ఠ నిలుస్తుందా?

ఆ సీట్ల ఎంపిక ఎందుకట్లా జరిగింది? అందరూ ప్రశ్నించే వారే తప్ప, సమాధానం చెప్పేవారు లేని ప్రశ్నగా మిగిలింది. రాష్ట్రంలోని మూడు నియోజకవర్గాలలో జరుగనున్న ఉప ఎన్నికలకు, ముఖ్యమంత్రి ప్రమేయం లేకుండానే, అభ్యర్థులు నిర్ణయమై పోయారు. జనార్ధన రెడ్డి ఢిల్లీకి పోవడం, పివిని కలవడం జరిగినా, టికెట్లు పంపిణీ మాత్రం ఆయన అభిప్రాయం ప్రకారం జరగలేదన్నది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. అక్కడ పదే- ఓటు వేయడానికి ఓటర్లెవ్వరూ ముందుకు రానట్లే, టికెట్ అడగడానికి అభ్యర్థులూ లేకుండా పోయారు. అది పూర్తిగా గంగుల ప్రతాపరెడ్డి జాగీరు అయినట్లు ఎదిరించి నిలిచే సాహసమే కాదు, ఎదురుగా నిలబడే ధైర్యం కూడా కోల్పోతున్నారు ప్రజలు, రాజకీయ పార్టీలు. ప్రజాస్వామ్యం వర్ధిల్లగా కళకళలాడే ఆ రాజ్యంలో అభ్యర్థి నిర్ణయానికి ముఖ్యమంత్రేకాదు సాక్షాత్తు ప్రధానమంత్రి వేలు కలిగించేది లేదన్నట్లు; గంగుల ప్రభాకర రెడ్డిని తమ అభ్యర్థిగా ప్రకటించడం తప్ప.

సనత్ నగర్, హిమాయత్ నగర్ల టిక్కెట్లది వేరే కథ. మొదటిది చెన్నారెడ్డి గారి గవర్నర్ గిరి వల్ల, రెండవది హనుమంతు గారి రాజ్యసభ ప్రవేశం వల్ల ఏర్పడిన ఖాళీలు. తాతపోతే కొంత వారసత్వం చెన్నా ముద్దుల పుత్రుడు మర్రి శశిధర్ రెడ్డి పంతం పట్టి పట్టాడీ స్థానానికి. కాని ఆయన పట్ల ఆ నియోజక వర్గంలో సదభిప్రాయం లేదు. గెల్చిన రోజునుంచి మంత్రి పదవికో, అలివైతే ఆ పైనుండే దానికో అర్రులు చాచడం, కాలం కలిసి రాకుంటే రాజభవన్‌లో తండ్రితో పాటు రాజభోగాలనుభవించడం తప్ప తమ కేమీ ఉపయోగపడదన్న అసంతృప్తి అటు కార్యకర్తలలో, ఇటు ఓటర్లలోనూ వుంది.

హిమాయత్ నగర్‌లో జగన్నాథరావు గారి అభ్యర్థిత్వమూ అంతే. ఆయన రాజకీయ సన్యాసం స్వీకరించి దశాబ్దం దాటింది. నియోజక వర్గం కొత్త. ప్రజలతో సంబంధాలు లేవు. అనారోగ్య పీడితుడు. ఈ ఎండల్లో ఎన్నికల ప్రచారం చేసేంత ఓపిక, శక్తి లేవు. అయినా రాజకీయంపై ఆశ చావలేదు. పివిని బలవంత పెట్టి టికెట్ తెచ్చుకున్నారు. వీరిద్దరినీ గెలిపించడం ముఖ్యమంత్రి బాధ్యత. ఇష్టం వున్నా లేకపోయినా తప్పని కార్యం. ఈ రెండూ ప్రతి పక్షాలు బలంగా వుండే నియోజక వర్గాలు కావడం మరోక తల నొప్పి. బిజెపి అక్కడ బలమైన శక్తి. గణేశోత్సవాల రద్దు వంటి వివాదాస్పద నిర్ణయాల వల్ల వారు ప్రజలను బాగా రెచ్చగొడుతున్నారు. ఫైర్ బ్రాండ్ బిజెపి నాయకుడు నరేంద్ర నేరుగా రంగ ప్రవేశం చేశారు.

అభ్యర్థులు కలిసి వచ్చే వారు కాదు; ప్రతిపక్షం బలంగా వుండే స్థానాలు; ఉపఎన్నికలు ముఖ్యమంత్రికి అగ్ని పరీక్ష!

ఉప ఎన్నికల్లో ఓటమి ఎదురైతే ఇటు ప్రతి పక్షాలు, అటు స్వపక్షంలోని వ్యతిరేకులూ కాకిగోల చేస్తారు. పరిపాలన పట్ల ప్రజల తీర్పని, నాయకత్వం మార్పు తప్పదని అలజడి చేస్తారు. కాంగ్రెస్ ప్లీనరీ నిర్వహణ, ఎపిసి న్యూసెన్స్ అణచివేత, నక్సలైట్లపై యుద్ధప్రకటన వంటి వాటిలో సాధించిన విజయాలు స్థిరీకరించ బడాలంటే ఈ రెండు స్థానాల్లో పార్టీని గెల్పించి తీరాలి! ప్రధానికి ఈ సంగతి తెలుసు. అయినా టికెట్ల పంపకంలో ఆయన ముఖ్యమంత్రి మాట గౌరవించ లేక పోయారు. ఆయనపై ఎన్ని వత్తిడులు వచ్చాయో మరి! చెన్నారెడ్డికి కష్టం కల్గిస్తే తనకే చేటు. ముదిమి పైబడినా, మాయల మరాఠీ మనస్తత్వం యవ్వనంలోనే వున్న టెంపర్ మెంట్ రాజకీయవాది ఆయన. జగన్నాథరావు పాత స్నేహితుడు. పివిని పేరుతో ఇంట్లో నుంచి బయటకు తెచ్చి, వీధిలో వదిలేయాల్సి వచ్చింది. ఏదో ఒక రూపంలో కన్నీళ్లు తుడవాలి కదా? అందువల్లే జనార్ధన రెడ్డికి నచ్చచెప్పుకుని సర్దుక పొమ్మన్నట్లున్నారు; ఇద్దరు శత్రువులను గెల్పించే బాధ్యతా భుజాలపై పెట్టారు! వారు కలిసి రాకున్నా, తాను కలిసి నడవక తప్పదు. ఇన్ని ప్రతికూలతల మధ్య ప్రతిష్ఠ నిలుస్తుందా అన్నదే సమస్య. అయినా మాట దక్కించుకుని తీరాలి! అందుకే ముఖ్యమంత్రి ఏ మాత్రం అసంతృప్తి బయటకు కన్పడకుండా ఉప ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తున్నారు.

ఈ ఇద్దరు అభ్యర్థులతో అంతో ఇంతో చిక్కు కూడా వుంది. మరీ ముఖ్యంగా జగన్నాథ రావుతో! గెల్చిన రోజు నుంచి ఆతని కన్ను ముఖ్యమంత్రిత్వం పైన పడే ప్రమాదం వుంది. ఇప్పటికే వైఎస్ రాజశేఖర రెడ్డి ద్రాక్ష చెట్టు క్రింద కూర్చుని వున్నారు. ఆయన కిప్పటికీ అవి అందని పుల్లని పండ్లే. జగన్నాథరావు కలిస్తే ఒకరి భుజాలపై ఒకరు ఎక్కి అందుకొనే ప్రయత్నం చేస్తారు. అసమ్మతి పొడసూపుతుంటుంది. మర్రి శశిధర రెడ్డి గారు మంత్రి పదవి అడిగి తీరుతారు. ఖాయం. పివి కుమారుల కివ్వని ఆయనకు కాదనంటే బాగుండదు! ఇస్తే సుధీర్ కుమార్ అలుగుతారు. ముఖ్యమంత్రికి అన్నీ తల నొప్పులే!

ఎవరూ వద్దన్న ముళ్ళ కిరీటం ఎన్‌సిని అలంకరించింది

[illegible]

వేతులు కలిపిన ఎల్లసిరి, రమణయ్య

[illegible]

తెలుగుదేశం జిల్లా కమిటీ ఎన్నికల ప్రహసనం

[illegible]

టౌన్ సభలో బల ప్రదర్శన

[illegible]

ఎన్నికైన నూతన జిల్లా కమిటీ కార్యవర్గం ఇదీ-

[illegible]

కరప 10 పేజిలో

పినాకి తీరం.

వెంకటగిరి ముట్టడి

ఏమి సంగతోగాని ప్రతిపక్షాల వారికి కొత్తగా వెంకటగిరి మీద ప్రత్యేక చూపు పడింది. ఆశ్చర్యకరమేమీ కాదు! అది ముఖ్యమంత్రి నియోజక వర్గం. నమ్ముకుని గడిచి ముఖ్యమంత్రిని ఏ విధంగానైనా నాశనం చేస్తె గాని తమకు రాజకీయంగా బ్రతుకు తెరువు వుండదు. అందువల్ల ఈ నియోజక వర్గం మీద ప్రతిపక్షాల వారికి ప్రత్యేక శ్రద్ధాసక్తులు కలగడం సహజమే!

పాపం అసహాయుడైన నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి గారు అప్పుడప్పుడు సభలు పెడుతుంటారు - ఇంకా వెంకటగిరి మీద ఆశ చావలేదు కాబట్టి! మొన్న తెలుగుదేశం ప్రచార కార్యదర్శి శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారి తోటి కలువురిని ఉపన్యాసం దంచి పోయారు. నాయుడు గారి ఇంటి పేరు గాలే అయినా మాటలు మాత్రం గట్టిగా వుంటాయి. విద్యాధికుడు, బెత్తదరుగా పనిచేసిన వారు. ప్రతిపక్షంవారు కాబట్టి అట్లా మాట్లాడడం వారి ధర్మం కాబోలు! నాయుడుగారి మాటలకు సభికుల నుండి పెద్దగా స్పందన వున్నట్లుగా లేదుగాని, రెడ్డి గారు యూవేంద్ర గారి ప్రసంగాలకు మాత్రం నవ్వులు చప్పట్లేనట. పత్రికల వారి కథనం ఇది.

ఈ నవ్వుల పువ్వులను గూర్చి తర్వాత. గత వారంలోనే వెంకటగిరి కమ్యూనిస్టు నాయకుడు కీ.శే. టీరం రామనాథం సంస్మరణ సభపేరుతో శ్రీ

ఎస్. వి. కృష్ణయ్య ఘాటైన ప్రసంగం చేశారు. కృష్ణయ్య అంటే వెంకటగిరి రాలూరా స్వస్థానీయుడు; నెల్లూరు బస్సులో కార్మిక నాయకుడిగా పనిచేసిన వారు; అటుకు కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్ల నియోజక వర్గం నుండి శాసనసభకు నక్సలైట్లతో వ్యక్తిగత హింసకు వ్యతిరేకమైన ఒక విభాగం అభ్యర్థిగా ఎన్నికైనవారు. టీరం రామనాథం గారంటే వెంకటగిరిలో చాలా పాత రాజకీయవారి; మొదటి నుండి కమ్యూనిస్టు; ఆయన దివంగతులై కూడా చాలా సంవత్సరాలైంది. ఆయన వర్ధంతి సభ అంటూ ప్రతి ఏటా జరగడం లేదా, జరిగినా పత్రికలలో రిపోర్టు అవడం లేదో తెలియదు గాని, ఇన్నేళ్లుగా రామనాథం గారి సంస్మరణ సభ వెంకటగిరిలో జరిగినట్లు నేను వినలేదు. అటువంటి సభ జరిగినట్లు తొలిసారిగా చదవడం మొన్ననే. ఇన్ని సంవత్సరాలుగా లేనిది ప్రత్యేకంగా ఇప్పుడెందుకు పెట్టారు? తనకు గురువైన రామనాథం గారి సంస్మరణ సభలో కృష్ణయ్య గారు ఇప్పుడే ఎందుకు పాల్గొనవలసి వచ్చింది? ముఖ్యమంత్రి జనార్దన రెడ్డి మీద ముమ్మరంకానున్న ప్రతిపక్షాల ముట్టడికి ఒక వారంలో జరిగిన పై రెండు సభలు సంకేతాలేమో అని సందేహం కలుగుతున్నది.

జనార్దన రెడ్డికి వ్యతిరేకంగా సభలు జరుగరాదని నా పురేశం

కరప 7 పేజిలో

జమీర్ రైతు

షేర్ల ఘోరం

ఒకే ఒక వ్యక్తి, చట్టం లోని లొసుగుల ఆధారంగా తన ఉన్నతి కోసం ఆడిన జూదంలో యావద్భారత వ్యాపార ప్రపంచం సంక్షోభంలో పడిపోయింది; తుఫాను తాకిడికి లోనైన కల్లోల సాగరంగా మారింది. ప్రపంచ చరిత్రలో ఎక్కడా కనీ వినీ ఎరుగని ఈ దారుణాద్భుత పతన సృష్టికర్త - హర్షద్ మెహతా. పదిహేనేళ్ల క్రితం పొట్ట కూటికోసం రెండు వేల జీతంతో ఇన్సూరెన్స్ కంపెనీలో లెక్కల పద్దులు వ్రాసిన ఈ ఉద్యోగి, రెండు వేల కోట్ల పెట్టుబడితో పారిశ్రామిక రంగాన్ని, షేర్ మార్కెట్‌ను ప్రకంపింప చేయడం నమ్మలేని నిజం. అక్రమ మార్గాల ద్వారా బ్యాంకుల నుంచి సేకరించిన వందలాది కోట్ల రూపాయలను బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనంలో వెదజల్లి, కొన్ని లక్షల మంది మధ్యతరగతి ఇన్వెస్టర్ల జీవితాలను అల్లకల్లోలం చేశాడు హర్షద్ మెహతా. ఆరు నెలల క్రితం, దివాలా తీశాడన్న అపవాదును తొలగించుకోవడానికి, ఒకే ఒక్క చెక్కు రూపంలో 120కోట్ల రూపాయల తెల్ల ధనాన్ని చెల్లించ నప్పుడే అతడి పేరు మార్మోగింది; మొన్న ఫిబ్రవరిలో 35కోట్ల అడ్వాన్సు టాక్సు కట్టి, దేశంలో కెల్లా పెద్ద ఇన్‌కంటాక్స్ పేయర్‌గా రికార్డుల కెక్కినప్పుడు, అతన్ని చూసి అందరూ భయపడడం మొదలు పెట్టారు; ఆపై ఇన్‌కంటాక్స్ అధికారులు దాడి చేస్తే, అతడింట్లో దొరికిన ఆస్తుల విలువ మదింపు వేయడానికి, కంప్యూటర్ల సమాచారం క్రోడీకరించ డానికి రెండు నెలల సమయం పడుతుందన్న వార్తవిని అందరూ గుండెలు బాదుకున్నారు; ఆమెహతాయే, స్టేట్ బ్యాంకుతో సహా దాదాపు పది బ్యాంకులనుంచి రెండు వేల కోట్ల రూపాయలు అక్రమంగా డ్రాచేసి షేర్లతో జూదమాడాడని తెలిసి ప్రపంచం యావత్తు నివ్వెర పోయింది.

షేర్ ప్రపంచం మాయా జూదానికి పెట్టింది పేరని అందరికీ తెలుసు. చట్టానికి అందని వ్యాపార క్రీడ అది. అందులో ఆరితేరిన వాడు మెహతా. మార్కెట్‌లో షేర్ల ధరలు కృత్రిమంగా పెంచడం అతడికి వెన్నతో పెట్టిన విద్య. ఆ తెలివి నుపయోగించే, కొన్ని వందల కంపెనీల షేర్ల ధరలను ఆకాశానికి పెంచాడు. ముందుగా, ఎంపిక చేసిన కంపెనీలకు సంబంధించి, అమ్మకానికున్న షేర్లను హోల్ సేల్‌గా కొనేయడం, ఆ తర్వాత వాటికి ఎక్కడ లేని డిమాండున్నట్లు పుకార్లు పుట్టించి, రేట్లు పెంచి, అమ్మేయడం, అతడికొక ఆట. ఏసిసి సిమెంట్ కంపెనీ షేరు ధర ఫిబ్రవరిలో 5వేలు వుండింది. మెహతా కన్ను పడగానే అది 11వేలకు పెరిగింది. కొన్ని వందల కంపెనీల షేర్లకు ఇదే ప్రకారం పది పదిహేను రెట్ల అధిక రేటు పలికింది. ఎన్ని వందల కోట్ల లాభమో ఎవరూ లెక్కించలేనంత సిరి మెహతా ఇంట్లో రాశి పడింది.

ఈ జూదానికి పెట్టుబడిని బ్యాంకుల నుంచి సేకరించాడా జిత్తులమారి వ్యాపారి. ఒక్క స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అతడికి 630 కోట్లు ఏ హామీ, సెక్యూరిటీ లేకుండా ఇచ్చింది. యూకో బ్యాంకు 150 కోట్లు అందజేసింది. రెండు విదేశీ బ్యాంకులు, ఏడెనిమిది స్వదేశీ బ్యాంకులు తమ శక్తి మేరా వందలాది కోట్ల ధనాన్ని అతడి చేతికప్పచెప్పాయి. ఈ సంగతి బయట పడగానే ఒక్క సారిగా షేర్ మార్కెట్ కుప్పకూలింది. దాన్నుంచి తప్పించు కొనడానికి మెహతా నేషనల్ హౌసింగ్ బ్యాంకునుంచి 450 కోట్లు దొంగ సంతకాలతో అప్పు తీసుకొని, స్టేట్ బ్యాంకుకు కట్టేశాడు. కాని అప్పటికే పార్లమెంట్‌లో రచ్చకావడంతో మొత్తం బట్టబయలైపోయింది. రిజర్వు బ్యాంకు, సిబిఐ వంటి సంస్థలు విచారణ ప్రారంభించాయి. హౌసింగ్ బ్యాంకు ఛైర్మన్ ను తొలగించారు. మరి రెండు బ్యాంకుల పెద్దలను సెలవుపై ఇళ్లకు పంపారు. కృత్రిమంగా పెరిగిన షేర్ల ధరలు పాతాళానికి పడిపోయాయి. పెరిగిన ధరల్లో కొన్న మధ్యతరగతి ఇన్వెస్టర్లు దివాలా తీశారు. సినిమాలలో తప్ప చూడలేని ఇంతటి సంక్షోభానికి కారకుడైన మెహతా మాత్రం కోట్లాది ధనరాసులపై విద్విలాసంగా పవళించి వున్నాడు. అతడిపై ఈగ కూడా వాలలేదు.

ఇంతటి దారుణం ప్రపంచంలోని ఏ స్టాక్ మార్కెట్‌లోనూ జరగలేదు, జరగదు, జరగబోదు. ఒకే ఒక వ్యక్తికి వందల కోట్లు అప్పులిచ్చే బ్యాంకులు మన దేశంలో తప్ప మరెక్కడా వుండవు. అంత పెద్ద అక్రమాలకు పాల్పడిన బ్యాంకు ఛైర్మన్లను సెలవుపై ఇళ్లకు పొమ్మని చెప్పడం తప్ప, ఏ చర్యా తీసుకోని ఉదార ప్రభుత్వం భారతదేశంలో తప్ప మరెక్కడా వుండదు. ఇన్ని లక్షల ఇన్వెస్టర్ కుటుంబాలు సర్వనాశనం కావడానికి కారకుడైన వ్యక్తిని ఏమీ చేయలేని చట్టం కూడా ఈ పుణ్యభూమిలో మాత్రమే పవిత్రంగా పూజింపబడుతుంటుంది!

హర్షద్ మెహతాను అరెస్ట్ చేయకపోతే పోయారు -కనీసం ప్రశ్నించను కూడా ప్రశ్నించని ప్రభుత్వపు చేత కానితనం, ఈ కుంభకోణం కంటే దారుణమైనది. రిజర్వు బ్యాంకు ఆధ్వర్యంలో నడిచే బ్యాంకుల నుంచి 450 కోట్లు ఫోర్జరీ సంతకాలతో తీసుకున్న వ్యక్తి పట్ల కేంద్రం ప్రదర్శిస్తున్న మెతకవైఖరి, అతడికి ప్రభుత్వ వర్గాలలో, బ్యాంకు లలో గల పలుకుబడిని సూచిస్తుంది. అతడు క్రింద నుంచి పై వరకు అందర్నీ కొనుగోలు చేశాడన్న అనుమానాన్ని ఈ వైఖరి ప్రతిబింబిస్తున్నది. ఇప్పటికైనా ఆర్థిక మంత్రి చురుకుగా వ్యవహరించి సంబంధిత బ్యాంకు ఛైర్మన్లను, మెహతాను అరెస్ట్ చేసి జైలులో పెట్టి, సమగ్రమైన విచారణ జరిపితే తప్ప, ప్రభుత్వం పై ప్రసరిస్తున్న నిందల నీలి నీడలు తొలగవు; ఈ కుంభకోణంలో, జూదంలో సర్వస్వం పోగొట్టుకున్న సామాన్య జనానికి న్యాయం జరగదు.

జమీర్ రైతు

15.5.1942

8 పేజీలు అణా

యుద్ధపురాణం

రష్యాలో అర్ధ్యని 20 లక్షల సైన్యంతో మరల యుద్ధం ప్రారంభించింది. నైరుతి పసిఫిక్ వాగా యుద్ధంలో జపాను నౌకాదళాన్ని అమెరికా నౌకాదళం చితుక గొట్టింది. ఇండియాలో చిటగాంగ్ మీద బాంబులు.

రష్యాలో కెర్చి ద్వీపకల్పంలో హిట్లరు 20లక్షల సైన్యాన్ని, అత్యధిక విమానదళాన్ని తెగి నాడు దూకించి యుద్ధం చేస్తున్నారు. ఈ ద్వీపకల్పం నేమైళ్ల పొడుగునా ఎక్కువ సైన్యాన్ని పెట్టివున్నారు. ఖార్కొవునుంచి టాగన్రాగ్ ప్రాంతం వరకు 250 మైళ్ల యుద్ధం సాగుతున్నది.

ఉత్తర రంగంలో ఇంకా చెప్పతగిన విజృంభణ లేమీ లేవు.

ఈ కెర్చి ద్వీప కల్పాన్ని స్వాధీన పెట్టుకొని తూర్పున కాకసస్ పర్వతాల్లోని నూనె గనులను కలళించి, తర్వాత ఇరాన్, ఇరాక్, మున్నగు మధ్యప్రాచ్యాల వాక్రమించి అక్కడి నుండి లిబియావరకు ఒకటే యుద్ధరంగంగా చేస్తారా? అని యుద్ధనిపుణులు వూహిస్తున్నారు.

ఇండియాలో బంగళాఖాత్రపు తూర్పు రేవు పట్టణమగు చిటగాంగుమీద జపాను విమానాలు 8,9 తేదీలలో దాడి జరిపినవి. అస్సాంలో మరొక పట్టణం మీద బాంబులు వేసినవి. చిట్టగాంగుకు 170 మైళ్లలో వుండే బర్మా రేవు పట్టణమగు అక్యాబులో జపాను సైన్యం విడిసియున్నది. కాబట్టి ఈ బాంబుల వేయుట, సమీప రేవులో సైన్యసమీకరణ చేయడం చూస్తే బెంగాలుపై దాడికి సన్నాహాలు జరుగుతున్నట్లు ఊహిస్తున్నారు. ప్రజలు కలవరంగా వున్నారు. కాని అస్సాంలో మనవారి సన్నాహం బలవత్తరంగా వున్నందున భయపడనక్కర లేదు.

ఘోరం !!

రైతునెరక్కుండానే పొలం

అజారాదారు గైకొన్నారు?

చిత్తూరు జిల్లా వేమూరు గ్రామ

రైతు దీనాలాపం !

50 ఏళ్ళ క్రితం

ఈ వారం

వేమూరు గ్రామ పొలంలో 60 గుంటల (యకెలు) భూమిని రైతునైన నాకు తెలియకుండా రు 30 ల వమ్మ డిక్రీ గాను తన స్వాధీనం చేసుకున్నారు. వేమూరు గ్రామాన్ని 4వం. ముందు ఇజారాచేసిన జక్కారెడ్డి గారు.

అది తెలిసి నేను పోయి మొర పెట్టుకొనగా రు110లు కట్టితే నీ స్వాధీనం చేస్తానన్నారు. ఆరే మారికి రూపాయలు కట్టుకొని 4రోజు నీ స్వాధీనం చేస్తానని వాగ్దానం చేసి, ఆ4 వ రోజున యితరులకు స్వాధీనం చేశారు.

నా గతేమయ్యా ?

మా చంద్రయ్య,

బ్రాహ్మణ కొల్లు గ్రామం.

సూళూరు పేట

రైలు ప్రమాదం

12 తేది రాత్రి సూళూరు పేట్ల స్టేషను యలాంపూరు వద్ద రైలు గేటు తీసివుండ్ల కారణాన దారిగుండా ఒక ఎద్దులబండి పోతుండగా ప్యాసింజరు బండితో ఢీకొంది. బండి రైలు క్రింద పడ్డది బండిలో ఒక వంది, ఇద్దరు మనుష్యులు వున్నారు. బండి ముక్కలు ముక్కలై పోయింది.

ఒక మనిషి ఒక యెద్దు అప్పుడే చచ్చినవి. చనిపోయిన మనిషిని, గాయాలు తగిలిన రెండో మనిషిని సూళ్ళూరు పేట స్టేషనుకు తీసుకువచ్చారు.

ముత్తుకూరు బస్

న్యాయం ధైర్యం నాలుగు పాదాల మీద నడిచేదని పెద్దలంటుండగా విన్నాము ఇప్పుడో మా దళినేడ్డి శేషరెడ్డి మూడింటి ఒంటి పాదంతో నడుస్తున్నది. చూచారా!

7 తేది నాడు ముత్తుకూరు బసులో ఎక్కికూర్చొనున్న ప్రయాణీకులు స్త్రీలను, పురుషులను అందర్నీ క్రిందికి దింపి రాజ్యాక్రమించుకొని తుర్రున వెళ్ళి పోయ్యారు మన తహశిల్దారు. ప్రజాప్రభుత్వం వస్తుంది అనుకొనే దినాల్లో గూడా అధికార్లు ప్రజల పట్ల ఎంత నిర్లక్ష్య భావంగా వున్నారో చూడండి; ఇలా వుంటే న్యాయం నాల్గు పాదాల ఎట్లా నడుస్తుందయ్యా!

-ప్రయాణీకుడు.

*****

అవినీతి నిరోధం అసాధ్యం!

అధికార, రాజకీయ యంత్రాంగంలో అవినీతి గురించి ఆవేదన వ్యక్తం చేసిన తీరు (జమీనురైతు,మే1) తెలి బాగుంది. కాని దేశం యావత్తు లంచం అనే ఊబిలో కూరుకొని పోయి వున్నపుడు, దానిని నిర్మూలించడం ఎవరి తరం? వీధి నాయకుడి మొదలు, ప్రధాని వరకు అందరూ అందులో మునిగి తేలుతున్నపుడు దానిని నిర్మూలించే కర్త ఎవరు? శాంతి భద్రతలు కాపాడవలసిన పోలీసులే, లక్షల ముడుపులు చెల్లించి ఉద్యోగాలు కొనుక్కొని భారీ యూనిఫారాలు వేసుకొంటున్నారు. ఉద్యోగంలో చేరిన రోజు నుంచే, పెట్టిన ఖర్చు రాబట్టుకొనే కృషిలో అమాయకులను చిత్రహింసల పాల్జేసి, అక్రమ కేసులు బనాయించి, లక్షలు ఆర్జిస్తున్నారు.

డబ్బు ఖర్చు పెట్టకుండా ఏ డిపార్ట్ మెంట్‌లో బదలీలు జరుగుతున్నాయి చెప్పండి? ఇంజనీరింగ్ శాఖలో కంట్రాక్టర్లు సంపాదించేదెంతో, ఇంజనీర్ల పర్సంటేజి అంత!

ఎమ్మెల్యేలు, ఎంపీలు కోట్లు ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలుస్తున్నారు; దేనికోసం? పెట్టిన ఖర్చు వారు రాబట్టుకోకుండా వుండగలరా? ఈ పరిస్థితులలో అవినీతిని ప్రతిఘటించడం ఎవరి తరమౌతుంది? ఈ జాతిని, ఈ ప్రజలను ఈ ఊబి నుంచి బయటకు వేయడం భగవంతుడి తరం కూడా కాదు. ఆవేదన, ఆలోచన వ్యర్థం.

---కె. బలరామయ్య

నెల్లూరు.

తవుడులో

బలపాల పొడి

నెల్లూరులో పశువుల మేతకు ఉపయోగపడే తవుడులో బలపాల పొడి విపరీతంగా కల్తీ చేస్తున్నారు. అది

జనవాణి

తిన్న పశువులు, కోళ్ళు జబ్బుల పాలౌతున్నాయి. మందులకు డబ్బుపెట్ట లేక చచ్చి పోతున్నాయి. లక్ష్మీ పురంలో ఈ కల్తీ మరీ ఎక్కువగా వుంది. ఒక బస్తా తవుడుకు సగం బలపాల పొడి కలుపుతున్నారు. కల్తీ నిరోధక అధికారులు ఈ కల్తీని నివారించి, పశువుల ఆరోగ్యం కాపాడాలని మనవి.

-- వి. అశోక్ రెడ్డి

నెల్లూరు.

పొగతోట

మురుగు నీటి బాధ

పొగతోటలో, డాక్టర్ మధుసూదన శాస్త్రి గారి ఆస్పత్రి గేటు దగ్గర మ్యాన్ హోల్ పొంగి మురుగు

తరువ 7 పేజీలో

హాస్టళ్లలో కోడిగ్రుడ్లు - పిల్లలకు బలం, రైతులకు ఊపిరి!

నెల్లూరు జిల్లాలో కోళ్ళపరిశ్రమ ఎదుర్కొంటున్న సంక్షోభం నుంచి రైతులను గట్టెక్కించ డానికి ఒక చిన్న పరిష్కారం చూపుతున్నారు - జాతీయ గుడ్ల సమన్వయ సంఘం నెల్లూరు జోనల్ ఛైర్మన్ శ్రీ పి. వరదయ్య పరిష్కారం చూపుతున్నారనడం కంటే, పరిష్కరించమని కోరుతున్నారనడం సమంజసం. ఆయన, నెల్లూరు జోన్ ఛైర్మన్ శ్రీ ఎస్. బలరామయ్య కలిసి కలెక్టర్ శ్రీ కె.రాజాకు ఒక వినతి పత్రం సమర్పించారు. జిల్లాలోని హాస్టళ్ళు, ఆశ్రమ పాఠశాలలలోని విద్యార్థినీ విద్యార్థులకు కోడి గ్రుడ్ల ఆహారం అందజేస్తే రైతులూ బాగుపడతారు. పిల్లలకు బలవర్ధక ఆహారం దొరుకుతుందన్నది ఆ సూచన. అల్లే జిల్లాలోని రేషన్ షాపులు, గిరిజన కార్పొరేషన్ల ద్వారా కోడిగ్రుడ్లు అమ్మకం జరిపితే మామూలు గ్రామాలకు సరఫరా జరిగి రేటు స్థిరీకరణ జరుగుతుందని వీరి అభిప్రాయం.

జిల్లాలో కోళ్లరైతుల పరిస్థితి దయనీయంగా వుంది. రెండేళ్ల క్రితం జిల్లాలో 24లక్షల కోళ్లతో కళకళ లాడుతుండిన పరిశ్రమ ఈనాడు 11లక్షల పిల్లలకు దిగజారి పోయింది. పరిస్థితి ఇట్లే కొనసాగితే అయిదారు లక్షలకు పడిపోయినా ఆశ్చర్యం లేదు.

ఒక కోడిగ్రుడ్డు ఉత్పత్తి చేయడానికి 75పైసలు ఖర్చవుతున్నది; కాని హోల్ సేల్ అమ్మకం ధర 50, 55 పైసలు మించడం లేదు. అంటే ఒక గ్రుడ్డు అమ్మితే పావలా నష్టం. పెద్దరైతు, చిన్నరైతు అనే తేడా

లేకుండా అందరూ చిన్న కూలిపోతున్నారు. కోళ్ల పరిశ్రమ అంటే పెట్టుబడితో కూడుకున్నది. షెడ్లు, పరికరాలు, ఇతరాలకు పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టాలి. ఫారం మూసివేస్తే అవి పాత సామాను క్రిందే లెక్క. పెట్టుబడి మొత్తం కోల్పోతారు. కోళ్లఫారం నడిపినా నష్టమే, నడపకున్నా నష్టమే. రైతులను ఈ దీన స్థితి నుంచి గట్టెక్కించడం ప్రభుత్వ బాధ్యత.

హాస్టళ్లలో కోడి గ్రుడ్లు సరఫరా చేయడం, రేషన్ షాపుల ద్వారా అమ్మకాలు చేయడం పెద్ద కష్టమైన విషయాలు కావు. కలెక్టర్ గారు ఈ నిర్ణయం తీసుకొని వర్తింపజేస్తే ఊపిరి పోయగల్గితే రైతులు సంతోషిస్తారు.

హరిజనులకు బ్యాంకు పరీక్షల శిక్షణ

బ్యాంకు పరీక్షలకు హాజరయ్యే హరిజన, గిరిజన అభ్యర్థులకు నెల్లూరు ఆదర్శ కోచింగ్ సెంటర్ అధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇచ్చారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగుల సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో 1300 మంది అభ్యర్థులు శిక్షణ పొందారు. చివరి రోజు సభ; డివిజనల్ అటవీ శాఖాధికారి శ్రీ ఎం.రామప్రసాద్ ముఖ్యఅతిథి. ఆదర్శ కోచింగ్ సెంటర్ గౌరవ డైరెక్టర్ శ్రీ బి. కృష్ణమూర్తి అధ్యక్షించారు. ఎస్.సి. ఎస్.టి. యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎంబ్లూరి అరవింద బాబు

కొరవ 11 పేజీలో

సణుగుడు

* వేలంవెర్రికి పోయి చేతులు కాల్చుకున్నారు
* మునిసిపాలిటీయే ఇంగ్లీషు మీడియం స్కూళ్లు నడపకూడదా?

నెల్లూరీయులకు ఏది అబ్బినా వేలం వెర్రి; గొర్రెదాటు ధోరణి. ఒకరేపని చేస్తే, అందరూ దానికి ఎగబడటం నెల్లూరీయుల తత్వం. వ్యాపారాలలోనూ అంతే. ఎవరూ ఒరిజినాలిటీ కోసం ప్రాకులాడరు. ఎవరో ఒకరు ఫైనాన్స్ కంపెనీ పెడితే, ఇక అందరూ అదే. ఒకరు వీడియో పార్లర్ తెరిస్తే - వీధికి పది పార్లర్లు రెడీ; ఒక్క వ్యాపారంలో నాలుగు కాసులు కనపడుతున్నాయని తెలిస్తే చాలు - ఏదో వీధి కొల్లబోతున్నట్లు పరుగెత్తారు. ఆ తర్వాత బోల్తాపడడమూ మామూలే! అప్పుడు షేర్ల వ్యాపారమూ అంతే అయింది.

ఫిబ్రవరి ఆఖరు, మార్చి మొదటి వారాలలో షేర్లు కొన్నవారు లక్షలు సంపాదించినట్లు అలజడి రేగింది. ఇంకేముంది? అందరూ వేలం వెర్రిగా షేర్లపై పడ్డారు. అది వేలం వెర్రి కాదు. రోజుల వ్యవధిలో నెల్లూరులో స్టాక్ ఎక్స్చేంజి వెలసింది. ఆత్మకూరు, కావలి/కందుకూరు వంటి వెనుకబడిన ప్రాంతాలలోనూ షేర్ బ్రోకర్లు తయారైనారు. వారి పంట పండింది. ఉద్యోగులు, వ్యాపారులు, ఊళ్లలోని ఇల్లాళ్లు, డాక్టర్లు, లెక్చరర్లు, గ్రామాలలో రైతులు, ఆఖరుకు వ్యవసాయ కూలీలు

సైతం ఎగబడ్డారు. బంగారు కుదువ పెట్టి, అమ్మి, ఇళ్ల పొలాలు, ఆస్తులు తాకట్టు పెట్టి, షేర్లు కొన్నారు. బొంబాయి, మద్రాసు స్టాక్ ఎక్స్చేంజి రేట్ల కంటే నెల్లూరులో షేరు విలువ ఎప్పుడూ ఎక్కువగా వుండేది. దాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు - మనం ఎగబడిన తీరు. కొందరు మార్వాడీ

కొరవ 8 పేజీలో

32 ఏండ్లనాటి చిత్రసమీక్ష

భారతీయులు గర్వించ దగిన చిత్రం 'పథేర్ పాంచాలి'

బెంగాలీ చిత్రదర్శకుడు 'సత్యజిత్‌రాయ్' నిర్మించిన 'పథేర్ పాంచాలి' 'అపరాజిత' చిత్రాలు రెండు విశ్వవిఖ్యాతి గన్న మహత్తర కళాఖండాలు. ప్రతి భారతీయుడూ గర్వించ దగ్గ చలన చిత్రాలు. అందులో మొదటిది ఇటీవలనే నెల్లూరులో ప్రదర్శితమైంది.

చాలాకాలం నుండి Cultural Vaccume గా పేరుగన్న బెంగాల్ రాష్ట్రం, బ్రిటిష్ వారి ఆగమన కాలం నుండి, నేటి వరకూ అన్ని విధాలా ఎంతో వేగంతో ప్రగతి పథాన పయనిస్తూంది. ఈ మధ్య కాలంలోనే బెంగాలులో రవీంద్రులు, శరత్చంద్రులూ ఉదయించారు. వాఙ్మయంలోని వారి కళాత్మక కృషికి ఏ మాత్రం తీసిపోని విధంగా, చలన చిత్రకళలో 'సత్యజిత్ రాయ్' ప్రపంచ ఖ్యాతి నందగల్గిన కృషి చేసినారు. నేటి భారతదేశంలో కల్లా ఉత్తమ దర్శకుడని పాశ్చాత్య ఫిల్మ్ సంస్థలు కూడ తమ తమ చిత్రాలకు దర్శకత్వపు భారం నిర్వహించ సత్యజిత్ రాయ్ ని ఆహ్వానిస్తున్న వంటే దానికి కారణం, ఆయన నిర్మించిన పై రెండు చిత్రాలే.

'పథేర్ పాంచాలి' కథ ఆంధ్రపత్రిక వారపత్రికలో సీరియల్‌గా ప్రచురితమయింది. కాబట్టి నేను వేరే వ్రాయనక్కర లేదు. విశాలకొండులో కథ అల్లే ఏమీ లేదు. శిథిలా వస్థలోని ఒక పల్లె, పాడుపడిన కొంప, చితికి పోయిన సంసారం, బతికి చెడిన పండితుడు, చెందు ముసలి తల్లి, అత్తమూ రాలైన ఇల్లాలు. కష్టం, సుఖం యెరుగని పసికందులు, అవి పాత్రలు. మొదటి సగం కథలోనే పదవెళ్ళకు కన్ను మూస్తుంది. ఉద్యోగాన్వేషణకు ఇల్లు వీడిన పండితుడు ఇంటికి వచ్చే సరికి కూతురు జ్వరంతో మరణిస్తుంది. భార్యను, వంశోద్ధారకుణ్ణి తీసుకొని, 'నా' అన్న వాళ్లు లేని అగ్రాహం

విడిచి, జీవితం మీద ఆశతో పండిత మహాశయుడు కాశీక్షేత్రానికి ప్రయాణం కట్టుతాడు. ఆతడు వెళ్ళుతున్న ఆ మూడు జీవాలు కాశీలో ఎలా బ్రతుకునీడ్చేది 'అపరాజిత' కథలో తెలుస్తుంది. అది రెండు తరముల మధ్య కలయిక, రెండు సంస్కృతులకు సంఘర్షణ.

'పథేర్ పాంచాలి' లోని విశేషమేమిటి? ఒకటొక్కటిగ చెప్పుకుందాం. మన సైన చిత్రాలలో దేనిలోనూ కానరాని ముఖ్యవిశేషం ముందు మనని చేస్తాము. అది, మాటల పరిమితమైన వినియోగము (economy of dialogues). చిత్రం అది నుంచి అంతం వరకు ఎక్కడ కూడా ధారాళంగా సంభాషణ జరగడం కనుపించనే కనుపించదు. సందర్భం వచ్చితే, అచ్చట అచ్చటా ఒకటి రెండు మాటలు. అంతే; మళ్ళీ తిరిగి కేవలం మూగ చిత్రం వలె సాగిపోతుంది. అయితే దీని వలన కల్గిన ప్రయోజనమేమిటి? మొదటిది డైలాగులకు ప్రాధాన్యత తగ్గిన కారణంగా దర్శకునకు, నటీనటులకు

కొరవ 11 పేజీలో

S.S.C. లో 100% ఉత్తీర్ణత



నారాయణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

బ్రహ్మదేవం, నెల్లూరు ✆ 22052

అడ్మిషన్‌లు ప్రారంభం

జూనియర్ ఇంటర్ M.P.C./Bi.P.C. గ్రూపులకు
(ఇంగ్లీషు / తెలుగు మీడియం) అడ్మిషన్‌లు మే 21 నుండి ప్రారంభం

STUDENTS WHO SECURE TOP RANKS AT STATE LEVEL WILL BE OFFERED FREE ADMISSION. CONTACT PERSONALLY



నారాయణ రెసిడెన్షియల్ హైస్కూలు

బ్రహ్మదేవం, నెల్లూరు — ✆ 22052

అడ్మిషన్‌లు ప్రారంభం

8,9,10 తరగతులకు (తెలుగు/ఇంగ్లీషు మీడియం) అడ్మిషన్‌లు మే 21 నుండి ప్రారంభం

1992 లో మా S.S.C. ఫలితాలు

ప్రథమశ్రేణి									
		938574	938580	938586	938592	938598	938605	938611	938617
		75	81	87	93	99	06	12	18
938564	938569	76	82	88	94	600	07	13	19
65	70	77	83	89	95	02	08	14	20
67	72	78	84	90	96	03	09	15	23
68	73	79	85	91	97	04	10	16	24

ద్వితీయ శ్రేణి 938571, 938601, 938621, 938622

పరీక్షకు హాజరయిన వారు	:	60
ప్రథమశ్రేణి	:	56
ద్వితీయ శ్రేణి	:	4
తృతీయ శ్రేణి	:	లేరు
ఫెయిల్ అయినవారు	:	లేరు

ఉత్తీర్ణత : 100%

కాలేజి మరియు హైస్కూల్ ప్రాస్పెక్టస్ & అప్లికేషన్ కొరకు రూ.25/- M.O./D.D.
పంపి నారాయణకోచింగ్‌సెంటర్, హరనాధపురం, నెల్లూరు నుండి పొంద వచ్చును.

నెల్లూరు కబుర్లు

విహంగ్మకుడు

ఉదయగిరి ప్లీనరీ

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి తిరుపతిలో నిర్వహించిన ప్లీనరీ జరిపితే, మంత్రి శ్రీ మాదాల జానకిరాం తన స్వగ్రామం, వింజమూరులో ఉదయగిరి ప్లీనరీ జరుపబోతున్నారు. ఉదయగిరి నియోజక వర్గ కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణా శిబిరమునకై ఈ నెల 16 నుంచి 21 వరకు ఆరు రోజుల పాటు జరుగుతుంది. ఆచార్య రంగాజీ ప్రారంభకులు; మంత్రులు మంత్రి సమానులు దాదాపు డజను మంది పాల్గొంటున్నారు. వెయ్యి మంది కార్యకర్తలకు వారం రోజుల పాటు భోజనం, వసతి అన్నీ ఈ వెంగమాంబ సన్నిధి లోని మామిడి చెట్ల క్రిందనే!

16 తేది పిసిసి అధ్యక్షులు శ్రీ మర్రి తులసీ దాస్, మంత్రి రోశయ్య; 17 తేది మంత్రులు మైసూరా రెడ్డి, దివాకర రెడ్డి. 18 తేది స్పీకర్ శ్రీ శ్రీహరిరావు. మంత్రులు కనుమూరి బాపిరాజు, పి. సాంబశివ రాజు, ఎమ్పీ శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి; 19 తేది డిప్యూటీ స్పీకర్ శ్రీ ఆలపాటి ధర్మారావు. మంత్రులు డి. కె. సమర సింహారెడ్డి, పాలడుగు వెంకట్రావు, మహమ్మద్ జాని, డాక్టర్ కుతూహలమ్మ; 20 తేది రెవిన్యూ మంత్రి డి. ఎల్. రవీంద్ర రెడ్డి; 21 తేది శ్రీ కొంగర జగ్గయ్య పాల్గొంటారు.

జానకిరాం ఉదయగిరి ఎంపి గారి బయటకు రాలేక పోతున్నారేమిటి? ఇంత పెద్ద రాజకీయ జాతర జరపాల్సింది స్వగ్రామలోనా?

విద్యుత్ బోర్డు ఛైర్మన్ బలరామరెడ్డి

విద్యుచ్ఛక్తి బోర్డు కొత్త చైర్మన్‌గా నెల్లూరీయుడైన శ్రీ కె. బలరామి రెడ్డి నియమింపబడినారు – ఆయన స్వగ్రామం వినగల్లు; అత్తగారి ఊరు ముదివర్తిపాళెం.

కర్నూలు రాజధానిగా వుండిన ఆంధ్రరాష్ట్రంలో జె.ఇ.గా వుద్యోగ జీవితాన్ని ప్రారంభించిన శ్రీ బలరామిరెడ్డి 1986 లో చీఫ్ ఇంజనీరుగా రిటైరై, రెండేళ్ల పొడిగింపు పొంది, 1988 నుండి బోర్డు సభ్యుడుగా వుంటున్నారు. శ్రీ రాజారావు అభిమానాన్ని, శ్రీ జనార్దన రెడ్డి విశ్వాసాన్ని చూరగొన్న బలరామిరెడ్డి అట్టడుగు వుద్యోగంలో చేరిన తన శాఖలో అత్యున్నత పదవిని అలంకరించ గలిగారు. విద్యుచ్ఛక్తి బోర్డు అధిపతి అయిన తొలి నెల్లూరీయుడు బలరామిరెడ్డి గారే! నెల్లూరీయుడని పేరు గాని, ఏనాడూ నెల్లూరులో పనిచేసి ఎరుగరు; ఆనాడూ హైదరాబాదు స్థిర నివాసమే!

బలరామిరెడ్డి ఉద్యోగ పర్వం అంతా మచ్చ లేకుండా నిరాఘాటంగా జరిగిపోయింది. మధ్యలో నిజాయితీపరుడు కాదు, స్వంత వివాదాంశాలు కూడా పెద్దగా లేవు. ముక్కుసూటి ప్రదర్శన, వుద్యోగధర్మ నిర్వహణ అతని వ్యక్తిత్వ ప్రత్యేకతలు. బలరామిరెడ్డి వయస్సు 63. ఛైర్మన్ అయిన శ్రీ బలరామిరెడ్డికి మా హార్దిక అభినందనలు తెలియ జేస్తున్నాము.

మెడికల్ కాలేజి స్థాపనకు కదలిక

నెల్లూరులో ప్రైవేటు రంగంలో మెడికల్ కాలేజి స్థాపనకు కదలిక వచ్చింది. ఒక కమిటీ ఏర్పడింది; స్థలసేకరణకు అన్వేషణ జరుగుతున్నది; భవనాల రూపురేఖలకు ఆర్కిటెక్ట్ పిలిపించి సంప్రదింపులు కూడా జరిగినట్లుంది. మొత్తానికి కృషి ముమ్మరంగా వుంది; కాలేజి ఈ సంవత్సరమే ప్రారంభమైనా ఆశ్చర్యం లేదు. శుభం!

కమిటీ నిర్మాణంలో పునరా లోచన, పునఃపరిశీలన ఉచితంగా వుంటుందేమో లోతుగా ఆలోచించవలసి వుంది.

వివరాలు తర్వాత పాఠకుల ఎదుట పెడతాము.

కోర్టు భవనాలకి కోటి 60 లక్షలు

నెల్లూరులో కోర్టు భవన సముదాయ నిర్మాణానికి ప్రభుత్వం కోటి 60 లక్షలు మంజూరు చేసింది. పన్నెండు ఎకరాల విస్తీర్ణంలో ప్రస్తుతం జుడిషియల్ జిల్లా జడ్జి కోర్టు వున్న కొత్త భవనం మీద రెండు కోర్టులు; కొత్తగా నిర్మించే రెండంతస్తుల భవనంలో ఎనిమిది కోర్టులకు వసతి కలుగుతుంది. ఇది గాక ఈ ప్రాంగణంలోనే పన్నెండు మంది న్యాయ మూర్తులకు గృహ వసతి కల్పించబడుతుంది.

నెల్లూరు బార్ అసోసియేషన్ కృషి ఫలించింది; ఎవరు ఏమి చేసినా సంపాయించినట్లు ముఖ్యమంత్రిని మురిపించి పెద్ద పని సాధించుకున్నారు; అభినందనీయులే!

శతాబ్దాల నాటి ఈ భవనాలకు శాపవిమోచనం కల్గిస్తున్న ఆంధ్ర ప్రభుత్వానికి, ప్రత్యేకించి జనార్దన రెడ్డి గారికి శ్రీ పి.వి. రమణారెడ్డి, శ్రీ పుట్టా శేషారెడ్డి అభినందనలు తెలియ జేస్తున్నారు.

'మైకా' రజతోత్సవం

అభ్యుదయ భావాలు కల్గిన సహృదయ మిత్రుడు ఏనుగ సీతారామిరెడ్డి గారి మద్రాసు ఇండస్ట్రియల్ కెమికల్స్ ఏజెన్సీస్ (మైకా) రజతోత్సవం మద్రాసులో నేత్ర పర్వంగా జరిగింది. స్థలాభావం వల్ల ఆ వివరాలు ఈ వారం ప్రచురించలేక పోతున్నాము. ఫోటోలతో సహా వచ్చే వారం ప్రచురించు కుందాం!

అపోలో ఆస్పత్రి తొలి వార్షికోత్సవం

నెల్లూరీయులకు మద్రాసు స్థాయి వైద్య మందజేస్తున్న అధునాతన

కొనసాగింపు 7 పేజిలో

రామానాయుడు జయంతి



'అమీనాబైలు' జనకుడు నెల్లూరు వెంకట రామానాయుడు గారి జయంతి జూన్ 3 తేది సాయంత్రం 6.30 గంటలకు నెల్లూరు టవున్ హాలులో జరుగుతుంది.

కవి, రచయిత, 'ఉదయం' దినపత్రిక సంపాదకుడు గజ్జెల మల్లారెడ్డి పత్రికా వ్యాసంగం మీద ప్రసంగించి, రామానాయుడు అవార్డు స్వీకరిస్తారు. మంత్రి శ్రీ మాదాల జానకి రాం అధ్యక్షత వహిస్తారు. శ్రీ రావిపాటి మహానంద వుపన్యసిస్తారు.

పినాకినీ తీరం

2 వ పేజీ తరువాయి

కాదు! వ్యక్తిగతంగా ఆయన్ని దూషించడాన్ని దుయ్యబట్టడాన్ని ఆక్షేపించడమూ నా అభిప్రాయం కాదు. విమర్శలు వర్షం కురిపించడానికి చక్కని వారు. విమర్శనాస్త్రం దానికి తట్టుకొని నిలబడగలిగిన వారే రాజకీయాలలో వుండడానికి అర్హులు. అటువంటి వారే వింత గెలుగుతారు వారి మధ్యనే పైకి పైపైకి పోగలుగుతారు. అందువల్ల జనార్దన రెడ్డి ప్రత్యర్థుల ధ్వజానికి ఆశించిన ఎవరు చెప్పారు?

నాయుడు గారి మొన్న వెలుతురు ప్రస్తావనకు తావులేదు. వెంకటగిరి సభలో చంద్రశేఖర రెడ్డి గారు ఒక కొత్త రాజకీయ సిద్ధాంతాన్ని ప్రవచించారు. ఏమిటి చేసిన వారి ప్రజలు ఓడిస్తారట. స్వర్గీయ బెజవాడ రామచంద్రారెడ్డి గారి మొదలు తన వరకూ అందరినీ ఓడించారట. ఈ మాటలు చెప్పడంలో ఆయన భావమేమిటి? వెంకటగిరి నియోజక వర్గంలో అన్ని కోట్ల ద్రవ్యరించి అన్ని పెద్దపెద్ద అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాను. నన్ను కూడా వెంకటగిరీయులు ఓడిస్తారు సుమా అని జనార్దనరెడ్డికి పరోక్షంగా చెప్పడమా? లేదా ఎన్ని పనులు చేసినా ఈ పౌరి ధాన్యు తినేవాడు అన్న సంకల్పం ఎంత దమా? జిల్లారాజకీయాలలో కాలు దోపం పట్టిన వారు, జాతాపట్టిన వారు వెల్లని వాళ్ళు పోయిన వారు. మోహం మొత్తిన వారు శ్రీ చంద్రశేఖర రెడ్డి

లెక్కగా రికైనై పోయిగా జంటి పద్ధ తూర్పు పెద్దిరెడ్డి కాంక్ష మధ్యస్థులతో కాలక్షేపం చేయడంగా వదవ్వంటు జంటా జ్ఞములు దాసే క్రమ ఎందుకు?

1937 నాటి ఎన్నికలలో ఒక్క రామచంద్రారెడ్డి గారే కాదు. వెంకటగిరి జమీందార్లిద్దరే కాదు. ఒక్క చల్లపల్లి రాజా తప్ప మద్రాసు రాష్ట్రంలో జస్టిస్ పార్టీ అనేది సమూలంగా తుడిచి పెట్టుకొని పోయింది. బ్రిటిష్ వాళ్ళ పరిపాలన దేశంలో చిరస్థాయిగా వుండి పోవాలనుకునే లేక బ్రోహలు స్వాతంత్ర్య పోరాట వుప్పెనలో అంతు వంతు లేకుండా కొట్టుకుని పోయారు. అంతేగాని రామచంద్రారెడ్డి గారిని, అభివృద్ధికార్యక్రమాలు చేసి నందువల్ల వ్యక్తిగతంగా ఓడగొట్టలేదు 1952 లో ఓడిపోయింది ఒక్క గోపాలరెడ్డి గారే కాదు, ఆ కమ్యూనిస్టు గాలిలో ప్రకాశం పంతులు, కామరాజ్ వంటి హేమాహేమీలంతా పరాజయం పాలైనారు. ఏ.సి. సుబ్బారెడ్డి నెల్లూరు టవున్ హద్దులు దాటి బయట అడుగు పెట్టడం 1952 ఎన్నికలలోనే అది టవున్ సీటు కాదు; పల్లెపల్లె గ్రామాలు కొన్నిటికి దారి ఎక్కడుందో అప్పటికి ఆయనకు తెలియదు; పరిచయాలు లేవు. పంటరెడ్ల ప్రతినిధిగా కాంగ్రెస్ వారి అయిన పొన్నలూరు వీరరాఘవరెడ్డి గారి తిరుగులాటు పోలే, ఏటన్నిటికీ మించి వ్యక్తిగతంగానూ, పార్టీ పరంగానూ, కమ్యూనిస్టు అభ్యర్థి బందపల్లి కృష్ణారావు గారి పేరు మార్మోగుతుండేది. అంతేగాని, సేవ చేసినందుకు ఏసీని సింహపురియులు ఓడించలేదు. శ్రీ నీలం సంజీవ రెడ్డి తన రాజకీయ జీవితంలో ఏనాడైనా సొంత జిల్లాలో ఎన్నికైన ఎరుగుదురా? ఆక తన సంగతి; అంటే చంద్రశేఖర రెడ్డి సంగతి. మఖలో పుట్టి పుబ్బలో పోయినట్లు ఆయన శాసన సభ్యుడైంది 1983 లో; పూరగొట్టబడింది 1985 లో! ఇంత లోపల శాసనసభ్యుడుగా తన సొంత పేతనం వచ్చి వుంటుంది? వెంకటగిరీయులకు ఎంత త్యాగం చేసి వుంటారు? ఆ కొద్ది సమయంలో అక్కడ ఎన్ని ఘన కార్యాలు చేసి వుంటారు? ఎన్టీఆర్ పేరుతో గెల్చారు; ఆయన అసత్యప్రక్రి గురై రెండవ సారి అవకాశం లేకుండా చేసుకున్నాడు. అంతేగాని ఆ నియోజక వర్గానికి ఏదో ఒరిగే పెట్టారని ఓడించలేదు. జి.ప్ర. ఛైర్మన్‌గా ఆయన చేసిన పనులు, ఆయనవల్ల సహాయం పొందిన వారు ఈనాటికి ఎవరూ మరిచిపోనప్పుడు. శాసనసభ్యుడుగా ఏదైనా చేసి వుంటే ఎట్లా మరిచి పోతారండీ! ఈ వాస్తవాలన్నీ చంద్రశేఖర రెడ్డి గారికి తెలియక కాదు; ఏవో ఏద్దికతలు, పిల్లిమొగ్గలు వేసి సభకు వచ్చిన వారిని మెప్పించాలి; నవ్వించాలి, చప్పట్లు కొట్టించు కోవాలి. ఎన్.టి.ఆర్ ఇది నేర్పిన పెట్టిన విద్య!

వెంకటగిరి మాజీ శాసనసభ్యుడు శ్రీ సాయి కృష్ణయాచేంద్ర అంటే నాకు కాస్త గౌరవం వుండేది. ఆయన కవి, చక్కని పాటలు వ్రాసి కమ్మగా చెప్పలను విందు చేస్తుంటారు. ఆయన కేవలం రాజకీయ వాది కాదు. సంస్కారశీలి అని ఒక అభిప్రాయం. మొన్న తిరుపతి కాంగ్రెస్ ప్లీనరీ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు విన్న తర్వాత అంత దిగజారుడు మనిషా అనే తెలిసి భావం ఏర్పడింది. తిరుపతి కాంగ్రెస్ సభలను ఆయన "అది కాంగ్రెస్ ప్లీనరీ కాదు, కాంగ్రెస్ ఫ్యూనరల్" అన్నారట. ఒక జమీందారు కుటుంబీకుడు నుండి వారి ఎప్పటికు దాబుదర్పాలకు పుర్వాసన

వచ్చిన కాంగ్రెసును గూర్చి ఇంతకంటే మించి అభిప్రాయాన్ని ఎట్లా ఆశించ గలమనుకోండి!

మొన్న వెంకటగిరి సభలో యాచేంద్రగారు పెదకం శంకర రెడ్డి మీద విరుచుకు పడ్డారు. ఆయన తమని పాత్ర విర్వహిస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలుగు సాహిత్యంలో మంచి ప్రవేశం కలిగి, అవధానాలు కూడా చేసే యాచేంద్ర ఈ మాటకు ఏ భావంతో అన్నారో అర్థం చేసు కోలేకుండా వున్నాను. శంకర రెడ్డి ఎవరిని తప్పుదారి పట్టిస్తున్నారు? ఎవరికి దుష్పలహా యిస్తున్నారు? ఎవరితో ఎవరి కోసం మాయాద్యూతం ఆడుతున్నారు? తన వ్యతిరేక అని యాచేంద్ర శంకర రెడ్డి మీద విషం కక్కడం తప్పు. అతని మీద దురభిప్రాయం కల్గించడానికి ప్రయత్నం తప్పు. అసంగతమైన వ్యాఖ్య అది!

వెంకటగిరి మీద జనార్దన రెడ్డి వ్యతిరేక కాంగ్రెస్ నాయకుల, ప్రతిపక్షీయుల ముట్టడి పెరుగుతోతున్నది. ఈ పరిస్థితుల్లో ఆ నియోజక వర్గంలోని కాంగ్రెస్‌సామంతులు తాము జనార్దన రెడ్డి ప్రతిష్టను, బలాన్ని అనుమతించ కేయడానికి ఎంత వరకు దోహద మిస్తున్నామో అనేది ఆత్మవిమర్శ చేసుకోవడం అవసరం కాదా?

జనవాణి

3 వ పేజీ తరువాయి

వేదంతా రోడ్డులో పాడుతున్నది. ఇంతక గ్రాండ్ హైవేక్ గొట్టాలలో ఏదో అర్థం పడి, ఇళ్ళలోకి మురుగు నీరు పైకి గడమ్మ తున్నది. వేదం వెంకటాచమ్ అంట్లోకైతే, మురుగు నీరు నేరుగా ప్రవేశిస్తున్నది. వెలగాలు మంచి ఈ నరకం అనుభవిస్తున్నాము. దుర్గంధం దుస్సహంగా వుంది. కమీషనర్ గారికి, ఇంజనీర్ గారికి చెప్పుకున్నా ఫలితం కన్పించడం లేదు. కనీసం కలెక్టర్ గారైనా మమ్మల్ని మురుగు నీటి వరద నుంచి బయట పడవేయ గల్గితే ధన్యవాదాలు చెప్పుకుంటాము.

—ఎవ్వతుల సత్యనారాయణమూర్తి
నెల్లూరు.

నెల్లూరు ముచ్చట్లు

6 వ పేజీ తరువాయి

అపోలో ఆసుపత్రి ప్రారంభించి నేడు 16 తేదికి ఏడాది పూర్తవుతుంది. అపోలో ఆస్పత్రుల సామాల్ డాక్టర్ పేసి రెడ్డి లోల వార్షికోత్సవానికి హాజరవుతున్నారు. మిత్రులందరికి వార్షికోత్సవ అభినందనలు తెప్పున్నారు — డాక్టర్ గోపాల రెడ్డి.

మరణాలు

'నిప్పు' మాజీ మేనేజరు, ప్రస్తుతం హైదరాబాదు యువసాహిత్యమిత్రులైన శ్రీ యరబల్లి సంతోష్ రెడ్డి తండ్రి చంద్రశేఖర రెడ్డి (81) 1 తేది కాలధర్మం చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. స్వగ్రామం బిలూరు.

* * *

పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రిటైరై, తదనంతరం డి.ఎస్.పి. ప్రమోషన్ పొందిన సామ్యతను మిత్రుడు శ్రీ పి. తిరుపతి రావు (66) 11 తేది నెల్లూరులో గుండెపోటుతో దివంగతులైనారు. ఆయనకు భార్య, ఐదుగురుకుమారులు, ఒక కుమార్తె వున్నారు. కుమారులలో ఇద్దరు డాక్టర్లు;

ఒకరు ఇంజనీరు, ఇద్దరు పోలీస్ అధికార్లు; ఆల్లుడు పోలీస్ అధికారి.

పై రెండు కుటుంబాల వారికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.

నీటిమట్టం

కండలేరు	18.2 అ
పల్లెపల్లి	5.9 అ
నెల్లూరు చెరువు	13.2 అ

నెల్లూరు బజారు

మొలగొలుకు		
	9672	2800/-
	9674	3000/-
	ఐ.ఆర్ 20	2300/-
	సన్నాలు	2200/-
మొలగొలుకు బియ్యం 70 కి		520/-
బంగారు పవను 8 గ్రా		3280/-
వెండి 10 గ్రా		88/-

జమీన్‌రైతు

సంవత్సర చందా	రూ. 75.00
ఆరు నెలలకు	రూ. 40.00

I BANDLA VEERAIAH, Son of B. Appa Rao B.V.Sc, & A. H. Veterinary Asst. Surgeon shall hence forth be known as Bandla Veera Laxmi Narayana.

పెండ్లిండ్లు

మొన్న హైదరాబాదులో మా మిత్రులు పాఠకులొకరన్నారు – నెల్లూరుకు దూరంగా వున్న మా వంటి వారంతా 'జమీన్‌రైతు' ద్వారా వివాహాలు, మరణాల వార్తలు తెలిసి కొంటుంటాము అని. మేము పెళ్ళిళ్ళ శీర్షికను నిర్వహించటం ముఖ్యంగా దూరాభారపు పాఠకుల కోసమే. అందు వల్లనే ఆలస్యమైనా, కాలదోషం పట్టిందని తెలిసి వేయకుండా, ఆలస్యంగానైనా మాకు తెలిసిన పెళ్ళిళ్ళను గూర్చి అంతస్తుల వివక్షత లేకుండా ప్రకటిస్తుంటాము.

ఏప్రెల్

ధనబలం, జనబలం కలిగిన తోటకూరం కె.వి.ఆర్. పంచపాండవులలో పెద్దవారుగా వున్న వైశ్య సోదరుడు శ్రీ కలవకూరు శేషారెడ్డి కుమార్తె, విద్యావతి కరిష్మ లత ఎం.కాం.; రాజంపేట అడ్వొకేటు పోలాం వెంకట రెడ్డి కుమారుడు, విద్యావంతుడు శ్రీనివాస్ రెడ్డి ఎం.ఏ., ఎల్.ఎల్.బి., వివాహం 24 తేది నెల్లూరు టవున్ హాలులో జరిగింది.

టవున్ హాల్ కె.వి. ఆర్ వారికి అచ్చివచ్చిన వివాహ వేదిక!

* * *

బిట్రగుంట వాసి చిన్న రైల్వే వుద్యోగం నుండి మెయిల్ డ్రైవరు వరకు ఎదిగి విజయవాడలో వున్న చిగురుపాటి కొండయ్య పుత్రిక మాధవి లత; పంటపాళెం వాసి, పంచాయితీ రాజ్ వుద్యోగి శ్రీ నిమ్మలపల్లి వాగేశ్వర రావు పుత్రుడు రామేశ్వర రావు పెండ్లి 24 తేది పంటపాళెంలో జరిగింది.

* * *

నెల్లూరు పాత న్యాయవాది సౌమ్య మిత్రుడు శ్రీ ఎ. వరాంకుశ రావు కుమార్తె పల్లవి; విజయవాడ – శ్రీ గంధం జగన్నాథం కుమారుడు శ్రీనివాస్ కళ్యాణం 25 తేది నెల్లూరు – శ్రీ వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో జరిగింది.

* * *

నెల్లూరు ఎస్.పి.గా వుండి వుద్యోగంలో క్రమాభివృద్ధి నందుతూ నేడు పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్‌గా వున్నత స్థానానికి వచ్చి, పోలీస్‌శాఖలో అద్భుత సత్కార సంస్కారాలను పుణికి పుచ్చుకున్న వ్యక్తి, న్యాయానికి బద్ధుడు, పాలనాదక్షుడు శ్రీ కె. విజయ రామా రావు తనయుడు; అంటే జమీందారీ వున్నమ నాయకుడు త్యాగధనుడు వెంకటగిరియుద్ధైన కీ.శే. కలికనేని కళ్యాణ రావు గారి ముని మనుమడు ప్రసాదరావు; హైదరాబాదు శ్రీ కె. మురళీకృష్ణ రావు తనయ ప్రవంతి పరిణయం 26 తేది సికిందరాబాదులోని టి పాలయిన్ – రాయల్ లో జరిగింది.

* * *

మునసిద్ధ రైతు కుటుంబం యూవాలి వారి నెలటూరు శాఖీయుడు, స్నేహశీలి, శ్రీ యూవాలి శ్రీనివాసుల రెడ్డి కుమార్తె శాలిని; ఒంగోలు శ్రీ ఎం. శంకర రెడ్డి కుమారుడు రాజశేఖర్ వివాహం 26 తేది నెల్లూరు టి.టి.డి.లో బంధుమిత్ర సమ్మర్దంగా బ్రహ్మాండంగా జరిగింది.

* * *

బ్రహ్మదేవం మాజీ సర్పంచ్, శాశ్వత ప్రియుడు, పేరు పూరు కలిగిన విద్యావేత్త బ్రాహ్మణుడు శ్రీ టి.కె. శ్రీనివాసులు కుమారుడు మురళీకృష్ణ; రాజమండ్రి – శ్రీ దివాకర్ల హెంబలిస రావు కుమార్తె శాంతి కుమారి వివాహం 26 తేది రాజమండ్రి ఆనం కళాక్షేత్రంలో జరిగింది.

* * *

తిరుపతి – శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రీడరు, నెల్లూరు జిల్లా ఎలక్షన్ రాజకీయాలను విపోసనం చేసిన డాక్టర్ ఎస్. హెచ్. సీతారామ శర్మ కుమారుడు, విద్యుచ్ఛక్తి శాఖ మాస్టర్ ప్లాన్ విభాగంలో అసిస్టెంటు ఇంజనీరుగా వున్న వెంకట రమణ ఎం.టెక్.; హైదరాబాదు హెచ్.ఎ.ఎల్. డిప్యూటీ మేనేజరు శ్రీ డి. కృష్ణ మూర్తి కుమార్తె, చదువులో పరిపుష్టి అయిన వెంకట నాగ ప్రసూన ఎం.టెక్. వివాహం 26 తేది హైదరాబాదు బాలానగర్‌లోని హెచ్.ఎ.ఎల్. ఆఫీసర్స్ క్లబ్బులో జరిగింది.

* * *

మే

స్వయం ప్రకాశితుడు, రాజకీయ పండితుడు, వ్రాతలో వుపన్యాసంలో సమ ప్రతిభాశాలి, ఎం.ఎల్.ఏ. పదవి తోనే వున్నతికి ఫుల్‌స్టాప్ జరిగిన దురదృష్టవంతుడు స్వర్గీయ టి.వి. కొండయ్య మనుమడు, ఇంజనీరింగ్‌లోనే కాకుండా లాలో కూడా పట్టభద్రుడై, కాంట్రాక్టు వృత్తిని వదలి అర్బిట్రేషన్ సలహాదారుగా, అడ్వొకేటుగా స్థిరపడిన ముక్కుసూటి మిత్రుడు శ్రీ గంగా రామమూర్తి పుత్రుడు లా పట్టభద్రుడు వినయబాబు; వధువు తాడేపల్లి గూడెం ఎస్.ఐ. శ్రీ వి.వి. సత్యనారాయణ కుమార్తె, లా పట్ట భద్రురాలు కళాజ్యోతి వివాహాన్ని పురస్కరించుకొని రామమూర్తి 7 వ తేది నెల్లూరులో కన్నుల పండు చేశారు.

వివాహానికి సంబంధించి తండ్రికి ఏకైక వారసుడైనారు వినయ్ బాబు; వర్ణాంతర వివాహం చేసుకొని ఆదర్శప్రాయుడైనారు అభినందనలు.

* * *

ఎప్పుడో ఎవరో పాడారు - An invitation from... - అని గునుపాటి వారని గుర్తు. అది అందరికీ మానా అయిపోయింది "సువ్వుల వారి పెండ్లి పిలుపు" ను చూచిన తర్వాత పాతది స్మృతిలోకి వచ్చింది.

సీనియర్ శాసన సభ్యుడు, రాజకీయాలలో పండుటాకు, నిర్భీక కాంగ్రెస్ వాది శ్రీ సువ్వుల వెంకట రత్నం నాయుడు తమ్ముడు శ్రీ చంద్ర బాబు నాయుడు కుమార్తె హేమలత బి.కాం.; వెంగళ్ళుట్ల జిల్లా వాసి శ్రీ వరదరాజుల నాయుడు కుమారుడు వి. కులశేఖర్ బి.టెక్. పరిణయం 6 తేది నెల్లూరు – శ్రీ వెంకటేశ్వర కస్తూరి బా కళాక్షేత్రంలో జరిగింది. నాయుడు గారి జనప్రియత్వం ఆ వివాహంలో ప్రతిబింబించింది.

వివాహాలకు పెద్దరికాలే కాదు, రాష్ట్ర–భాషా భేదాలు కూడా లేకపోవడం అనాదిగా మన జిల్లా సంస్కృతిలో ఒక భాగమే!

* * *

నెల్లూరు శ్రీ బొమ్మా సుందర రామిరెడ్డి కుమారులు, అంటే పెట్టింది బంగారమయ్యే 'నిర్మల' సోదరుల మేనల్లుళ్ళు స్నేహపాత్రులైన యువకులు – సురేష్, మద్రాసు – శ్రీ గొల్లుకుదురు బాలకృష్ణారెడ్డి కుమార్తె విజితలోను –

సుధీర్, పేయూరు – శ్రీ తిరుమూరు విజయ సేనారెడ్డి పుత్రిక స్నేహలతలోను –

6 తేది నెల్లూరు జనితా థియేటర్‌లో పాణిగ్రహణాలు జరిగాయి. ఆహూతుల సంఖ్యకు ఆ హాలు చిన్నదైంది కదా!

* * *

నెల్లూరు కాపురస్థుడు శ్రీ వావిలా పురం శ్రీనివాసులు తమ్ముడు విజయకుమార్; నెల్లూరులో ప్రింటింగు పరిశ్రమలో పాతవారు, నారసింహా ప్రింటింగ్ ప్రెస్ యజమాని స్వర్గీయ కోనం శేషయ్య గారి కుమార్తె సాయిలీల వివాహం 6 తేది మూలపేట శ్రీ వేణుగోపాలస్వామి సన్నిధిన జరిగింది.

* * *

ఊరుబిండి వారి కంట్రిగ వాసి, కవి పండిత కుటుంబీకుడే గాక స్వయంగా కవి, బ్రాహ్మణ పెద్దం అనే అపప్రధ అర్థంలేని దని దాటి అభ్యుదయ రైతు శ్రీ ఊరుబిండి వెంకట సుబ్రహ్మణ్యం కుమారుడు శ్రీధర బాబు; వెంకటగిరి – స్వర్గీయ యానంబాకం రామమూర్తి కుమార్తె రమాకుమారి వివాహం 6 తేది సవాలుపేట చీదెండ్ల వారి సత్రంలో సాంప్రదాయకంగా జరిగింది.

* * *

ఎంత పెద్దవారైతే అంత సింపుల్‌గా వేసుకుంటారు పేరు – తోకలు గీకలు లేకుండా! ఆ నిరాడంబరతను పాటించారు మా సోదరుడు శ్రీ జి. సుందరరామయ్య మాజీ ఎం.ఎల్.ఏ. అని గాని వృత్తిరీత్యాహోదాగాని వేసుకోకుండనే గాకుండా, పూరి పేరు కూడా తప్పించారు. జగమెరిగిన వారికి ఇవన్నీఎందుకనుకున్నారో ఏమో!

హైదరాబాదు వాసి, అల్లూరు మాజీ శాసన సభ్యుడు, అధికార, రాజకీయాది అన్నిరంగాలలో అన్ని హోదాలలో అన్ని అంతస్తులకు ఎదిగిన జానెడు పత్రికోటి కలిగిన శ్రీ గ్రిద్దలూరు సుందరరామయ్య కుమార్తె, విద్య వివేక వినయ గుణ సంపన్న సత్యవతి; నెల్లూరు న్యాయవాది శ్రీ కె. వెంకట రావు కుమారుడు, అంటే డి.యం.కె గా పనిచేసి నెల్లూరీయులగౌరవాదరాలు పొందిన కీ.శే. డా.కె. రామన్నార్ గారి మనుమడు, ఆడిటరు, రాజామురళీ పరిణయం 8 తేది సాయంత్రం సికిందరాబాదు టీపైలప్ – రాయల్ లో అహ్లాదకరమైన వాతావరణంలో, కనులుమిరుమిట్లు గొలిపే విద్యుద లంకరణలతో, ముఖ్యమంత్ర్యాది అన్ని తరగతులు వర్గాలకు చెందిన అసంఖ్యాకమైన ఆహూతసందోహంతో జిగేల్ జిగేల్ గా జరిగింది.

ప్యాలెస్‌ను పోలిన ఆ భవనం, భూరి కళ్యాణ మండపం, సువిశాలమైన అత్యంత సుందరమైన లాన్‌తో కూడిన ఆ ప్రదేశం మనం ఎక్కడా చూడం.

మొత్తానికి శ్రీ సుందరరామయ్య మంచి అల్లుణ్ణి సంపాయించుకున్నారు!

* * *

రిజిస్ట్రార్ కాసిల్దారు శ్రీ టి. పార్థసారథి కుమారుడు చరణ్; ఉదయగిరి తాలూకా వెంగనపాళెం వాసి శ్రీ ఎ. శ్రీనివాసులు కుమార్తె సురారాణి వివాహం 8 తేది మిదరుమిట్ల అక్సాల్డ్స్ హై స్కూలులో జరిగింది.

ఉదయగిరి ప్రజాప్రతినిధి గదా – మంత్రి మాదాల జానకిరాం సాయంత్రం హైదరాబాదులో సుందరరామయ్య కుమార్తె వివాహంలో పాలుపంచుకొని, రెక్కలు కట్టుకొని వచ్చి ఈ పెండ్లిలో వాలారు.

ఈ సందర్భంలో శ్రీ పార్థ సారథి 11 తేది నెల్లూరులో రుచి కరమైన శాకాహారాలతో విందు చేశారు.

* * *

శార్ద నూలీగా వివరించుకున్నారే శ్రీ పత్తిపూర్ణనారాయణ శెట్టి కుమారుడు ధనరాజా; గుంటూరు – శ్రీ పంజా పూర్ణనారాయణ కుమార్తె వెంకట జ్యోతి వివాహం 8 తేది నెల్లూరు టవున్ హాలులో జరిగింది.

* * *

న్యాయవాది అయినా రాజకీయ సాహిత్య సాంస్కృతిక, ఆధ్యాత్మికాది రంగాల్లో ఆసక్తి అమేరకే ప్రవేశం వుండటమే కాక, తన మనసుకు హత్తుకున్న విషయాన్ని వ్రాతలో పెట్టగలిగిన ప్రజ్ఞాశాలి; చిత్తశుద్ధికి నిజాయితీకి ప్రతీక; పద్మావతి సమాజం అధ్యక్షత, ఇందిరా భవన్ విద్యాపీఠ ధర్మకర్తృత్వం, న్యాయవాద సమాఖ్య అధ్యక్షత వంటి అనేక బాధ్యతలను సంస్థల శ్రేయోభిలాషిగా సమర్థంగా నిర్వహించే వ్యక్తి శ్రీ సి.వి. రమణారెడ్డి కుమారుడు తనకోటి గొర్లకు పాలవయ్యే అడ్వొకేటు శ్రీనివాసులు రెడ్డి; నెల్లూరు టైలు డాక్టరు చేజర్ల రఘురామిరెడ్డి కుమార్తె, రమణారెడ్డి దౌహిత్రి విజయ వివాహం 8 తేది నెల్లూరు కస్తూరి దేవి విద్యాలయంలో నిరాడంబరంగా జరిగింది.

కొడుకు, మనమరాలు, వరాయి హాళ్ళెవరో లేరుకాబట్టి సర్వం రమణారెడ్డి గారే అయ్యారు!

* * *

ఏ.ఎల్. రుమ్మా గా హెందాగా వుద్యోగం చేసి రిటైర్డ్ అయిన శ్రీ తోటపల్లి రామసుబ్బయ్య నాయుడు కుమార్తె సుమన అన్నపూర్ణ; వేగూరు – శ్రీ వేగూరు భుజంగేంద్ర రావు కుమారుడు సుబ్బానాయుడు పెండ్లి 8 తేది బాలాజీనగర్ త్యాగరాజ కళ్యాణ మండపంలో జరిగింది.

* * *

మొలగొలుకు భర, నెల్లూరు రైతాంగ సమస్యలను గూర్చి కలవరించే సేవాపత్తుడు శ్రీ దేవిరెడ్డి కోదండరామ రెడ్డి మనుమరాలు, శ్రీ విష్ణుప్రసాద్ రెడ్డి కుమార్తె వాసవి; మద్రాసు – శ్రీ డి. చంద్రశేఖరరెడ్డి కుమారుడు సనాతన్ ఎం.ఎస్ (యు.ఎస్.ఎ) వివాహం 9 తేది మద్రాసు జలిట్స్ బరిలో జరిగింది.

* * *

కంట్రాక్టరయినా, జర్నలిస్టు కాలనీ గృహ సముదాయాన్ని మాత్రం లాభాపేక్ష లేకుండా దృఢంగా నిర్మించి యిచ్చిన సహాయక ప్రవృత్తి కలిగిన స్నేహితుడు శ్రీ కొండ్లపూడి రామచంద్రా రెడ్డి తనయుడు జానకి రామరెడ్డి; కలవెలపాళెం – శ్రీ కొంద్రెడ్డి చంద్రశేఖర రెడ్డి తనయ సుస్మిత వివాహం ఆ మధ్య టవున్ హాలులో వేడుకగా జరిగింది.

పణుగుడు

[illegible]

పత్రికలు చాలా తెలివిగా నెల్లూరీయులను బోల్తా కొట్టించారు. బ్రోకర్ల దగ్గర ఆర్డర్లు సంపాయించి. వారిని వెతికి పట్టి, కొన్ని కంపెనీల పేర్లను హెచ్చు రేట్లకు అమ్ముతారా అని అడిగేవారట. దీనితో సాయంత్రమయ్యే సరికి ఫలానా కంపెనీకి ఫలానా రేటుందన్న పుకారు వ్యాపించి పోయేది. ఇంకేముంది. దాని రేటు పెరిగి పోతున్నదని భ్రమతో అందరూ వాటికై ఎగబడేవారు. ఈ పుకారు వ్యాపింపచేసిన మార్వాడీల దగ్గరే ఆ షేర్లు వుండేవి. రెండు మూడు రోజుల్లో వారు కాసులు జమచేసుకొని జారుకొనేవారు. ఈ వ్యామోహంలో పలు మధ్య తరగతి కుటుంబాలు కుప్పకూలి పోయాయి. 100రూపాయలు పెట్టి కొన్న షేరు 30,40రూపాయలకు పడిపోతే తట్టుకొనే శక్తి ఎందరి కుంటుంది? చిన్న పరిశ్రమల్లోన్నోగలరంలో ఉలాల్లాగా మూత పోయాయి. వేలకు వేలు పడిపోయారు. సంవత్సరాల తరబడి కూడబెట్టుకొన్న సొమ్ము పోగొట్టుకున్నారు.

రియల్ ఎస్టేట్ల పరిస్థితి అట్లావుంది. నెల్లూరులో ఇప్పుడు పుట్టిన్న రియల్ ఎస్టేట్ కంపెనీలు పొలాలు కొనకుండానే ప్లాట్లు అమ్మేస్తున్నాయి. అంతా కాగితాల పైన వ్యాపారమే. పడికరాలు కూడా లేని కంపెనీలు వెయ్యి ప్లాట్లు అమ్మకం పెడితే, కొనే వారి గతేమిటి? వాయిదాల పద్ధతి కాబట్టి అవి పూర్తయ్యే లోగా పొలం కొని అప్పగిస్తామని ధీమాతో పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తున్నారు. నాయకులను ముందుకు నెట్టి, సభలు పెట్టి, హంగామా చేసి భ్రమలు గొల్పుతున్నారు. ఐదేళ్ళ పాటు డబ్బు కట్టిన తర్వాత వీరు ప్లాటు అప్పగించకుంటే పరిస్థితి ఏమిటి? అప్పుడు పొలం కొనడానికి వీరి దగ్గర డబ్బు వుంటుందా? పొలం దొరుకుతుందా?

వినియోగదారుల సంఘాలు పరిశీలించి, ఇటువంటి కంపెనీలను నిలదీసే పరిస్థితి వచ్చే వరకు ఈ దుస్థితి తప్పదు.

* * *

ఇంగ్లీషు మాధ్యమంలో చదివితేనే, చదువుగా పరిగణింపబడే ఈ రోజుల్లో, కాన్వెంట్ల ఖర్చు భరించలేని పేద కుటుంబాల పిల్లలకు ఆ అవకాశం లేకుండా చేయడం అన్యాయం కాదా? నెలకు దాదాపు వంద, ఏడాదికి రెండు, మూడు వేలు అదనపు ఖర్చు పెట్టలేని వీధి బడుల కంటే హీనంగా నడిచే కాన్వెంట్లలోనూ పిల్లలను చదివించలేరు. దినకూలితో బ్రతుకు గడిపే పేదలకు, నెలకు ఐదారు వందలు మించని జీతంతో జీవచ్ఛవాల వలె జీవించే దిగువ మధ్యతరగతి కుటుంబీకులకు అది అలవిగాని ఖర్చుకాదు. వారి పిల్లలు మునిసిపల్ లేదా ప్రైవేటు స్కూళ్లలో మాత్రమే చదవాలి. ఆరో క్లాసు వచ్చే వరకు ఎబిసిడిలు కూడా నేర్చుకోకుండ. ఇంగ్లీషు చదవాలనే ఆసక్తి, చదవగల ప్రతిభ వున్న పిల్లలు సైతం తమ తల్లిదండ్రుల ఆర్థిక దుస్థితి దృష్ట్యా ఆశలకోసే పరిస్థితికి వలసి వస్తున్నది. చిన్న వయసులోనే వారి కెందుకంత అసంతృప్తి కలగాలి? ప్రతిభ కలిగిన విద్యార్థులను ఎంపిక చేసి, మునిసిపల్ పరిధిలోనైనా, కనీసం ఒకటి రెండు ఇంగ్లీషు మీడియం స్కూళ్ళు నడప కూడదా? మునిసిపల్ టీచర్లు పైవేటు వ్యాపార కాన్వెంట్లకంటే సమర్థవంతంగా చదువు చెప్పగలరు. కలెక్టర్ గారు ఒక నిర్ణయానికి రాగల్గితే ఇదేమంత పెద్ద పని కాదు. ఈ ఏడాదే ప్రయోగాత్మకంగా ఒక ఇంగ్లీషు మీడియం మునిసిపల్ స్కూలు ప్రారంభించవచ్చు. లేదా ఒకటి రెండు స్కూళ్లలో ప్రత్యేక విభాగాలుగా నడపవచ్చు చేస్తే – పేదల పిల్లలూ ఇంగ్లీషు చదువులు చదవ గల్గుతారు!

పంచాంగము

మే నెల తిధులు

వైశాఖ శుద్ధ

16 శని పూర్ణిమ రా.గ. 9.50 ని

వైశాఖ బహుళ

17 ఆది పాడ్యమి రా.గం. 8.59ని
18 సోమ విదియ రా.గం. 9.24ని
19 మంగళ తదియ రా.గం. 10.20ని
20 బుధ చతుర్థి రా.గం. 11.45ని
21 పంచమి రా.గం. 1.25ని
22 శుక్ర షష్ఠి రా.గం. 3.20ని

స్వయంపాకుల శ్రీనివాసులు
ఎం.ఏ

ప్రేక్షకులొట్టి వెధవాయిలోయ్....

ఇదీ తెలుగు నిర్మాతల ధోరణి !

"మన పాత్ర కళ్లే వెరైటీయేగా!" అంటారు గిరీశం "కన్యాశుల్కం" నాటకంలో. అది ఇప్పుడు ప్రేక్షకులకు వర్తిస్తుందని దర్శక నిర్మాతల అభిప్రాయం కా బోసు. రాజేంద్రప్రసాద్ హీరోగా నటిస్తూ సురేష్ నిర్మించే చిత్రానికి "ఎక్ బం ఎక్ బం" అని నామకరణం చేశారు. "టైటిల్ అలా ఉందేమిటండీ?" అని డైరెక్టర్ రేలంగి నరసింహారావును అడిగితే, "టైటిల్ వెరైటీగా ఉంటే గనుక సబ్జెక్ట్ కూడా వెరైటీగా ఉందని ప్రేక్షకులు భావిస్తారు కదా?" అన్నారు. నవ్వు అవసరమయాలు ప్రేక్షకుల అభిరుచి. ఈ చిత్రంలో శ్రీ వాణి, ఇంకా గిరిబాబు, సుధాకర్, బ్రహ్మానందం, ప్రసాద్ బాబు, అల్లు రామలింగయ్య, బాబూమోహన్, మల్లికార్జున రావు, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, రమాప్రభ, లలితశ్రీ, విజయ శ్రీ లక్ష్మి ఇతర పాత్రధారులు.

హీరో ఆత్మహత్య

కన్నెతెలుగు, తమిళ, మలయాళ చిత్రాలలో నటించిన ఊర్వశి తమ్ముడు 'ప్రిన్స్' (నందు) మలయాళ హీరో. వయసు 19. ఇతను 16 ఏళ్ళ ప్రాయంలో పిక్చర్స్లి చేత రేప్ చేయబడే నాయకుడిగా "లయనం" చిత్రంతో ఆరంగేట్రాన్ని అందుకున్నారు. ఇతనికి 17 ఏళ్ళ రేఖ అనే బి.ఎ. చదువు తున్న అమ్మాయితో ఆటివలే పరిచయమైనది. ఇద్దరూ ప్రేమించుకున్నారు. కాని, వారి పెళ్ళికి ఇరు కుటుంబాల వారూ అభ్యంతరం తెలిపారు. అయినా ఈ ప్రేమికులు తరచు రహస్యంగా కలుసుకుంటూనే వచ్చారు. మే 2 వ తేది నుంచి ఇద్దరూ అదృశ్యమయ్యారు. పోలీస్ కంప్లెయింట్ ఇవ్వబడింది. దానితో ప్రేమికులు భయపడ్డారు. "మనల్ని పెద్దలు బతకనివ్వరు లేరు. అందుకే మనం దంపతులుగా తనువులు చాలిద్దాం." అనే నిర్ణయానికి వచ్చారిద్దరూ. ఒక బంగారు గొలుసును మార్వాడీ షాపులో నాలుగు వేలకు తాకట్టు పెట్టారు. ఆ డబ్బుతో పట్టు పంచలు, చీర, తాళిబొట్టు, ఒక బుట్టెడు చామంతి పూలు, అరటిపళ్లు కొన్నారు. మే 3 వ తేదిన ఒక గుడిలో రేఖ మెడలో ప్రిన్స్ తాళి కట్టారు. ఆ తర్వాత ఇద్దరూ ఒక స్టార్ హోటల్కు వెళ్లారు. "మేం నవదంపతులం. మా మొదటి రాత్రికి ఒక కాటేజ్ కావాలి" అని అడిగి, ఒక రోజుకు బుక్ చేసుకున్నారు. ఆ ఎ.సి. కాటేజిలో పడకల మీద చామంతి పుష్పాలు చల్లారు. హోటల్ బేరర్ చేత పాలు, స్వీట్లు తెప్పించుకున్నారు. మర్నాటి ఉదయం టిఫిన్లు తెప్పించుకుని, మళ్లీ తలుపు మూసుకున్నారు. అంతే మళ్లీ తలుపు తెరవలేదు. ఆ మర్నాడు హోటల్ వారికి అనుమానం కలిగి, ఆ కాటేజీకి ఎన్ని సార్లు ఫోన్ చేసినా జవాబు లేదు. చివరికి పోలీసులకు ఫిర్యాదు చేయక తప్పలేదు. తలుపు పగల గొట్టి లోపల కెళ్లే సరికి ఆ ప్రేమికులిద్దరూ కౌగిలించుకొని చని

తరువాత 11 పేజిలో



ఖిలాడీలు చిత్రంలో నిరోషా, రాంకీ

నంది అవార్డులూ నవ్వులపాలు అవుతున్నాయి !

చక్కని కథతో, జయసుధ అత్యద్భుతమైన నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించిన "కలికాలం" చిత్రానికి ఒక్క అవార్డు అయినా రాకపోవడానికి కారణమేమిటో చాలా మందికి అంతుబట్టకుండా వుంది. తెలుగులోనే కాక తమిళం, కన్నడంలో సూపర్ హిట్ అయి, అన్ని రాష్ట్రాలలో బహుముఖ ప్రశంసలందుకున్న "భారత్ బంద్" చిత్రానికి కూడా ఏ అవార్డూ రాకపోవడం చాలా మందికి బాధాకరంగా ఉంది. "క్షణం క్షణం" చిత్రంలో గొప్ప నటన ప్రదర్శించడానికి ఏ మాత్రమూ అవకాశం లేని శ్రీదేవికి ఉత్తమ నటి అవార్డు ఇవ్వడం అందరికీ విస్మయం కల్గించే విషయం. వచ్చే నంది అవార్డులలో ఇలాంటి లొసుగులు ఉండవని ఆశిద్దాం. అర్థం పర్థం లేని విధంగా అవార్డులను పంచి పెట్టే పద్ధతి కొనసాగితే, నంది అవార్డులు కూడా హాస్యాస్పదంగా తయారవ్వడంలో ఎలాంటి సందేహమూ లేదు!

ఇటు పిల్లలు, అటు పెద్దలూ కలసి చూడదగిన వినోదాత్మక విజ్ఞాన చిత్రం

తేజ

పాతకాలంలో ఒక విషయాన్ని వింతగా చెప్పుకుంటూ వుండే వారు. అది మనిషి మేధస్సుకు సంబంధించిన విషయం. హార్స్ గ్రాస్ ట్రిక్ సంబంధించిన విషయం. అదేమిటంటే, ఒక ఇంజనీరు రైల్లో ప్రయాణం చేస్తూ రైలు ఒక బ్రిడ్జి మీద నడుగు తీస్తున్నప్పుడు, ఆ రైలు చక్రాల శబ్దం విని, బ్రిడ్జికి సంబంధించిన ఫలానా నెంబరు గల స్తంభానికి, రైలు పట్టాలకు మధ్య జాగా ఏర్పడింది, ఇదిసరిచెయ్యకపోతే ఆ బ్రిడ్జి మీద పోయే రైళ్ళకు ప్రమాదం జరగవచ్చని చెప్పారట ఆ ఇంజనీరు. ఆయన చెప్పిన మాట పాటించి, బ్రిడ్జి తనిఖీ చేయగా అది నిజమని తేలిందట. రైలు పెట్టెలో కూర్చుని, రైలు చక్రాల నడుగు శబ్దం విని, బ్రిడ్జిలోని లోపం చెప్పగలిగిన ఆ ఇంజనీరు మేధ అమోఘము కదా! గొప్ప మేధస్సు కొరించలేనిది, సాధించలేనిదేదీ లేదని దీని అర్థం.

ఇలాంటి సన్నివేశంతోనే ఉషాకిరణ్ మూవీస్ వారు నిర్మించిన "తేజ" చిత్రం ప్రారంభమవుతుంది. తేజ అనే పదేళ్ళ కుర్రాడు (మాస్టర్ తరుణ్) రైల్లో ప్రయాణిస్తూ అలనాటి ఇంజనీరు చెప్పిందే చెప్తాడు. బ్రిడ్జి కూలిపోతుందని చెప్తాడు. ఆ కుర్ర వాడితో ప్రయాణం సాగుస్తున్న అతని నాన్న, ఒక జర్నలిస్టు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతారు. కాని ఆ పిల్లకుంక మాటలకి మొచ్చిందలి అని ప్రభుత్వం ఏమీ పట్టించు కోదు. కాని ఆ కుర్రవాడి మాట ప్రకారం బ్రిడ్జి ప్రమాదానికి గురవుతుంది. అది ఆ కుర్రవాడి మేధా సంపత్తికి నిదర్శనం.

తేజ చాలా ప్రతిభావంతుడు. అతని ప్రతిభను వెల్లడించే దృశ్యాలు చిత్రంలో కొన్ని చూపారు. స్కూల్లో కష్టమైన పదాలతో కూడు కున్న పాఠాలను గుక్క తిప్పుకోకుండా ఒప్పచెప్పేస్తాడు. స్కూలు పార్కు పుస్తకాల్లో తప్పులు ఎత్తి చూపుతాడు. తన గదిని ఎలక్ట్రానిక్ వస్తువులతో నింపేస్తాడు. ఎలక్ట్రానిక్ బొమ్మలతో వింత విన్యాసాలు చేయిస్తూ, అంట్లో వారిని ఆటపట్టిస్తుంటాడు. అలా తన మేధా శక్తిని ప్రదర్శించటమే కాక, భయంకరమైన గుహల్లో దూరి రసాయనాలు కలిపెట్టి, తన సాహసం ప్రకటిం చుకుంటాడు.

అలాంటి మేధావంతులు, సాహస వీరులు ఇంగ్లీషు వారి పిల్లల్లో చాలా కాలం క్రితం నుంచే వున్నారు.

చిత్రసమీక్ష

గ్రిడ్డలూరు గోపాలరావు

ఇప్పుడు మన దేశం పిల్లల్లోను ఇలాంటి ఉద్దండులైన పిల్లలు కొందరు లేకపోలేదు. నాలుగు సంవత్సరాల బాలుడు మారుతి కారు నడపటం చూశాము. ఐదు సంవత్సరాల బాలిక సంగీతం లోని రాగాలన్ని పేరు పేరున చెప్పటం విన్నాము. పదేళ్ళ కుర్రాడు మధురంగా మేండలిన్ వాయించగా ఆనందించాము. అలాంటి ఒక కుర్రవాణ్ణి ఈ చిత్రంలో ప్రముఖంగా చిత్రించి అతని మేధా శక్తి మీద కొన్ని సంఘటనలు సృష్టించి ఆసక్తికరంగా చిత్రం రూపొందించారు నూతన దర్శకుడు ఎన్. హరిబాబు. ఒక బాలుని విజ్ఞాన విన్యాసాలే చిత్రమంతా చూపితే వెనుగెత్తుతుందని, విలనీ, క్రైము, వినోదము, ప్రేమ, శృంగారము తగు పాళ్లలో జోడించి బహుభిరుచుల్గా చిత్రపరిచారు చిత్రాన్ని. మేధా సంపత్తి గల పిల్లలు సాధించలేనిది ఏది లేదని

తరువాత 11 పేజిలో

డిస్కో శాంతికి అక్కినేని హితవు

"కాలేజి బుల్లోడు" చిత్రంలో అక్కినేని నాగేశ్వర రావుతో డిస్కోశాంతి నృత్య చిత్రీకరణ జరుగుతూంది. షూటింగ్ చూడ్డానికి వచ్చిన ఒక ఆకతాయి కుర్రాడు డిస్కోశాంతిని పదేపదే హేళన చేయసాగాడు. కొంత సేపు ఓపిక పట్టిన ఆ నర్తకి ఇక భరించలేక ఆ కుర్రాడిని లాగి లెంప కాయ కొట్టింది. వాడు తిరగ బడ్డాడు. అంతలో ఆ యూనిట్లోని కొందరు ఆ కుర్రాణ్ణి పట్టుకుని, ఒళ్ళు హూనం చేసి పంపారు. ఆ తర్వాత కాస్సేపటికి అక్కినేని "చూశావా! గొడవ పొయ్యే విషయం ఎలా గొడవ వరకు వెళ్లిందో! అసలు ఆ కుర్రాడి తప్పు అంటావా? నువ్వు ధరించే డ్రస్సులు, చేసే నాట్యాల వల్లనే అతడలా ప్రవర్తించాడు. కాస్సేపలాగే వదిలేస్తే వాగి వాగి అలసిపోయి తన దారిన తాను వెళ్లిపోయేవాడు. ఊరికే నువ్వు తొందర పడ్డావు. మన లాంటి కళాకారులకు సహనం ముఖ్యం. ఇక పైన ఎన్నడూ ఇలా తొందరపడకు" అని డిస్కోశాంతికి బుద్ధి చెప్పారు. శరత్ దర్శకత్వంలో పి. బలరాం నిర్మించిన "కాలేజి బుల్లోడు" చిత్రం మే 28 న విడుదల.

కందంలోని అందముతో లోక వినీతిని అద్భుతంగా చెప్పిన

విరించి శతకం

[illegible] అపారమైన లోకానుభవము, [illegible] విరించి శతకాన్ని [illegible] [illegible] గాని [illegible] [illegible] [illegible] [illegible]

ఇపుడు సమీక్షింపబడుచున్న "విరించి" శతకము విలక్షణము. [illegible] భానుమూర్తి గారు రచించినది. విరించి అంటే బ్రహ్మ. లోకంలో బ్రహ్మను గురించి [illegible] [illegible] [illegible] డా. భానుమూర్తి గారు తమ కుమారునికి విరించి అను పేరు పెట్టుకున్నారు. [illegible] [illegible] [illegible] ఈ శతకము ద్వారా సదుపదేశం [illegible] ఈ శతకంలో.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయములో ఇంజనీరింగ్ శాఖలో [illegible] [illegible] పాండిత్యం పై [illegible] కలిగిన వారు కనుక "రసిక్" అను కలం నామముతో [illegible] [illegible] [illegible] "జమీన్‌రైతు" మున్నగు పత్రికలలో ప్రచురింప జేస్తూ ఆంధ్ర కవి లోకములో ప్రముఖ స్థానాన్ని సముపార్జించుకొన్న ప్రాజ్ఞవతంసులు "రసిక్" గారు.

118 కంద పద్యాలలో "విరించి" అను మకుటంతో సాగే ఈ శతకంలో 30 [illegible] [illegible] ఇవ్వియు పరమానంద [illegible] [illegible].

ప్రాచీన అర్వాచీన సాహిత్య సంప్రదాయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి [illegible] [illegible] లోకములోని [illegible] కూడ కూలంకషంగా ఆకళింపు కొన్న విజ్ఞులు కావడం చేత ఆ అనుభవ సారాన్ని [illegible] ఈ శతకం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అంధులో [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

గ్రంథసమీక్ష

విరించి శతకము

రచయిత: రసిక్

30 పేజీలు, రు 15 లు

ప్రతులకు: ప్రొఫెసర్ జి. భానుమూర్తి

ఎస్.వి.యు. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

తిరుపతి.

సమీక్షకుడు: అగస్త్యరెడ్డి వెంకురెడ్డి

శతకానికున్న ప్రాముఖ్యం అనిర్వచనీయం. కందమును అంత అందంగా "మా కందమధుర ఫలరస మా కందముల స్రవించు" నట్లు మలచడంలో కవికౌశలం అడుగడుగునా ప్రస్ఫుటం. ఈ శతకంలోని ప్రతి పదము, ప్రతి పద్యము [illegible] [illegible].

లోకంలో ఉన్నాయన్న [illegible] ప్రభావాన్ని గూర్చి [illegible] లోకం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రకటిస్తున్నారో చూడండి—

"విత్తము [illegible]
విత్తమె అర్థంబు [illegible]
[illegible]
విత్తము [illegible] [illegible]
'విత్తము చిత్తము' వి ప్రాబల్యమిదను
విరించి"

పొరుషము గూర్చి ఎంత చమత్కారంగా వివరిస్తున్నారో గమనింపుడు

"రసమును [illegible]
రసమును [illegible] పౌరుష
[illegible]
[illegible]
[illegible] [illegible]
విరించి"

ఎచ్చటా వ్యర్థ పదము లేకుండా ఇంత పొంకంగా, బింకంగా, రమ్య రమణీయంగా పద్యాన్ని రచించి మెప్పించడం అందరికీ సాధ్యం కాదు.

కవ్యశోభ భాసురంగా, సహృదయ రసానంద బంధురంగా, ప్రతిపద రమణీయంగా సాగిన ఈ శతకం శతక సాహిత్యానికొక విమూల్యాలంకారము.

★

ముళ్ళ కిరీటం

(2 పేజీ తరువాయి)

[illegible] చంద్రమోహన రెడ్డి, సంయుక్త కార్యదర్శులు - శ్రీ పి.బి. రంగరాజన్, శ్రీ పెళ్ళకూరు ప్రభాకర రెడ్డి; శ్రీ [illegible] [illegible]; ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా శ్రీ [illegible] విజయ రామిరెడ్డి, [illegible] నాయుడు; [illegible] - [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నరసింహ రెడ్డి, శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, శ్రీ ఎం. [illegible].

జిల్లా తెలుగు యువతకు శ్రీ [illegible] విజయమోహన రెడ్డి, తెలుగు రైతుగా శ్రీ మందలపు రామయ్య, ట్రేడ్ యూనియన్ కమిటీకి శ్రీ [illegible] ఆనందరావు, తెలుగు మహిళలకు డాక్టర్ ఎం. [illegible], న్యాయవాద విభాగానికి శ్రీ ఎం.వి. నారాయణ, మైనారిటీలకు శ్రీ షేక్ మస్తాన్, హరిజన విభాగానికి శ్రీ [illegible] వెంకురామయ్య, ఎస్‌టిలకు శ్రీ [illegible] వెంకటరత్నం, బిసిలకు శ్రీ [illegible] నాగేశ్వరరావు, వ్యాపార కమిటీకి శ్రీ కె. కృష్ణమూర్తి అధ్యక్షులుగా నియమితులైనారు.

జమీన్‌రైతు	
సంవత్సర చందా	రూ. 75.00
ఆరు నెలలకు	రూ. 40.00
విడి ప్రతి	రూ. 1.50

పథేర్ పాంచాలి

(9 పేజీ తరువాయి)

సాహిత్య ప్రతిభ మీద వైన గ్రన్థిని ప్రదర్శించడానికి విరివిగా అవకాశం కల్పించం. రెండవది, కేవలం ధ్వని ప్రధానంగా చిత్రాన్ని తీసినందున, అన్నదమ్ముల కాల అన్న చెల్లెలు వైపు, ఆ గమనాన్ని అర్థం చేసుకొని సహానుభూతి పొందడం. ఏలాంటి వారు బెంగాలీ భాష రాదు. అయినా భాషరాని లోటు, ఆ సైటిల్స్ చూసేటప్పుడు తప్ప, చిత్రం నడుస్తున్నంత సేపు మనసును బాధించ లేకపోయింది. మన చిత్రాల్లో కూడ ఈ విధంగానే 'డైలాగులకు' ప్రాధాన్యత తగ్గించి, ధ్వని ప్రధానంగా నిర్మిస్తే, అంతర్జాతీయ ప్రదర్శనాల అవకాశాలు విస్తారంగా లభ్యమౌతాయి.

అయితే, సత్యజిత్ రాయ్ ఏ విషయంలో ఎలా కృతార్థుడు కాగల్గాడు? అది అతను బ్యాక్ గ్రౌండు మ్యూజిక్ పట్ల చూపిన నాన శ్రద్ధాసక్తులు. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, అందంగా, మంద్రంగా, వస్తుపోలనకి తగ్గట్టు వినవస్తూ రసపుష్టిని కల్గించింది. రవిశంకర్ 'సితార్' ఈ చిత్రంలో అద్భుతమైన విజయాన్ని సాధించింది.

రెండవది, అభినయం! పాత్రల సంఖ్య అతి పరిమితమీ చిత్రంలో, ఐదే ఐదు పాత్రలు. కాని ఆ ఐదుగురున్నూ చిరస్మరణీయంగా నిలిచే విధంలో నటీనటులు వాటిని పోషించారు. బెంగాలీ నటులకు, మన నటులకు తలభేదం ఈ చిత్రం స్పష్టంగా చూపెట్టుతుంది. అత్యుదాత్తం గాను, నిగ్రహభరితం గాను నటించే విషయంలో బెంగాలీ వారి వద్ద నుంచి మన నటులు, ఎంతైనా నేర్చుకోవలసి వున్నది. అది యేమి నిగ్రహము, అది యేమి పాత్రపోషణ?

మూడవది, స్వాభావికత! ఈ చిత్రంలోని అత్యుత్తమ విశేషం, విశ్వవిఖ్యాతిని తెచ్చిపెట్టిన అంశం దర్శకులు నిర్వహించిన "స్వాభావికత" (Naturality) అసలు, ఆ కథలోని స్వాభావికత అతి మోతాదులో ఇమిడి వున్నది. ఆ కుగ్రామం, ఆ జీర్ణసంసారం, చిటికి మాటికి అలిగి తిరిగి తేరుకొనే ఆ వృద్ధురాలు, ఒక వైపు కాఠిన్యం, ఒక వైపు సహనంతో మెలిగిన ఆ ఇల్లాలు, ముగ్ధము మధురము, అమాయకము నైన బాల్య ప్రకృతికి ప్రతినిధులుగ నిలబడిన ఆ పిల్లలు చిత్రంలోని స్వాభావికతకు జీవం పోశారు. ఏటప్పటికి ప్రకృతి దృశ్యాలు, పల్లెవాతావరణం తొలుగా నెల్చినాయి. చిత్రంలోని సహజత్వానికి ఒక్క వుదాహరణం — పసిపిల్లలు తంతిస్తంభాలను, రైలు బండిని తొలిసారి చూచి చెప్పరాని పొందిన అమాయక ఆనందానుభూతి. మరొక్కటి —దుర్గ మృతిసందర్భంలో తల్లి మనసులోని భావతీవ్రతను ప్రకృతిలోని ప్రళయం ద్వారా సువ్యక్తం చేయడం. భారత దేశంలోని, ముఖ్యంగా బెంగాల్ రాష్ట్రంలోని, కుగ్రామాలలో నివసించే దుర్భర దరిద్ర నారాయణుల జీవన విధానమంతా చిత్రం ప్రతిబింబింప చేయ కల్గిందంటే, దానికి కారణం ఏమాత్రమైనా కృత్రిమ ఛాయలు (Traces of Artifi ciality) లేకుండా రాసి అతి సహజంగా, జీవితంగా, నిత్య జీవిత కథనంపలె నిర్వహించుకొని రావడం.

చిత్రంలో కొన్ని కొన్ని సన్నివేశాలు చాల కరుణారసభరితంగా నడిచాయి. దుర్గ చనిపోయిన వెనుక, ఆ విషయమేమీ తెలియని భర్త యింటికి రావడం. ఎంతో గుండె నిబ్బరంతో దుఃఖాన్ని నిగ్రహించుకొన్న తల్లి, వివరాలు భర్త అడ్డాయిక విడవడం. తప్పినిక వరద పాలి ఒక్క సారి పెల్లుబికిన ఆవేదనతో నేలపై కొరగడం, విషయం తెల్లగా అవగతం చేసుకొని భర్త సహితం బాధపడుసదనం జీవితంలో ఎంతో అనుభవం, నిగ్రహం సంపాదించుకున్న వానికి తప్ప, నాలోని సామాన్యునికి కళ్ళపై బడి నీళ్ళు ఉబ్బి తన్నుంచేస్తాయి. వివాహానికి తక్కువ సన్నివేశాలతో నడచిన ఈ చిత్రంలో అతి సహజంగా, కరుణా జనకంగా నడచిన ఉత్తమ సన్నివేశమిది. మరొకటి, దుర్గపై దొంగతనమారోపించి, పొరుగింటి భాగ్యవంతులు వెడలిన వెనుక, మాన ధనురాలైన తల్లి పట్టలేని ఆగ్రహంతో పిల్లదాన్ని తన్ని కూకలేసి తాను విలపించడం, విప్పుకున్న మనస్సులతో ఆ దృశ్యాన్ని అవ్వా, మనమయూ మాత్రం నిస్సహాయ స్థితిలో నిలబడటం హృదయానికి హత్తుకుంటాయి. వర్షంలో పడికి పోతూ, తమ్ముణ్ణి దగ్గరగా లాక్కొని దుర్గ ఎందుగా దుప్పటి కప్పడం కళ్ళ చెమరింప చేస్తుంది.

అయితే, ఒక్క లోపం మటుకు లేకపోలేదు. అది చిత్రంలోని నైదాఘ చిత్రమవ్వాక కొన్ని కదలిక, కొన్ని స్పందన వుండి తీరాలి. సన్నివేశ వైవిధ్యమూ వుండాలి. అలా వున్నపుడే అది 'చలన చిత్ర' మౌతుంది. లేకపోతే "పథేర్ పాంచాలి" మాదిరి 'చిత్రం' గానే వుండిపోతుంది. అంటే కదలిక లేని అందమైన బొమ్మల పొందిక మాత్రమే. ఈ వైవిధ్యం, కదలిక అనేవి మన చిత్రాల్లో హెచ్చుగా గోచరిస్తాయి. అలా అని ప్రతి బెంగాలీ చిత్రమూ, ఇలానే వుంటుందని కాదు. ఈ కథకు, ఇలా మెట్టపల్లాలు లేని సమతలంలో సాగిపోయేటట్లు ముడిపడింది. "అపరాజిత" లో చాల వరకు అటు కథకుడు ఇటు దర్శకుడు యిద్దరూ ఈ స్తబ్ధవాతావరణం నుండి తేరుకొని బయటపడ్డారు.

(11-3-60 'జమీన్‌రైతు' నుంచి)

చిత్రసమీక్ష

(9 పేజీ తరువాయి)

ఈ చిత్రం వెల్లడి చేస్తుంది.

సత్యానంద్ వ్రాసిన మాటల్లో గాని వేటూరి పాటల్లో గాని ఎక్కడా అసభ్యత కనిపించదు. కీరవాణి సంగీతంలో వేటూరి పాటలు కమ్మగా వినిపించాయి.

మాస్టర్ తరుణ్ తెలగా ఎలక్ట్రానిక్ వేగంతో, ఎలక్ట్రిక్ తెలస్సుతో అద్భుతంగా నటించాడు. ఈ అబ్బాయి నటనే నిరూపిస్తుంది ఈనాటి బాలల్లో మేధా శక్తి గలవారున్నారని. ఆ మేధా శక్తి సాధించలేనిది ఏదీ లేదని. మిగతా నటీనటులు సుధాకర్, సుజిత, రఘునాథరెడ్డి, శ్రీనివాస వర్మ, యువరాణి, విద్యాసాగర్ ప్రభృతులు సమర్థవంతంగా వారి పాత్రలను పోషించారు.

ఇది పిల్లల చిత్రమే అయినా అటు పిల్లల్ని గాక, అటు పెద్దల్ని గూడా ఆకర్షిస్తూ వుంది. ఆనందపరుస్తూ వుంది.

నిర్మాతల ధోరణి

(9 పేజీ తరువాయి)

పోయి ఉన్నారు. టేబుల్ మీద నిద్రమాత్రల సీసా కనిపించింది. దాని క్రింద ఒక ఉత్తరం ఉంది. అందులో "మేం ఎంతో గాఢంగా ప్రేమించుకున్నాం. మమ్మల్ని మృత్యువు కూడా విడదీయలేదు." అని రాయబడి వుంది. పెళ్లి జరిగిన రెండు రోజుల ముందే "కొంటెం 80" అనే తమిళ చిత్రంలో తన షూటింగ్ ముగించుకొని "వాసక రోజ మర్చి కలుస్తాను" అన్నారుట ప్రిన్స్. ఆ చిత్ర దర్శకుడు టి.పి. గజేంద్రన్‌తో "!" తమాషాగా అన్నారేమో అనుకున్నా, అంత విపరీతం జరుగుతుందని అనుకోలేదు" అన్నారాయన. మొత్తం మీద వృద్ధిలోకి వస్తున్న ఒక సినిమా హీరో జీవితం సినిమా ప్రణయ కథలాగే విషాదాంత మైంది.

ఇన్‌స్పెక్టర్‌గా సిల్క్‌స్మిత

హాట్ హాటు బట్టలలో కనిపించే సిల్క్‌స్మితను పోలీసు యూనిఫామ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా చూపించ బోతున్నారు. "జరుగుతున్న భారతం" నిర్మించిన మ్యాటినీ ఫిలిమ్స్ వారు. ఏప్రెల్ 27న ఈ చిత్రం ప్రారంభోత్సవ సమయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి లక్ష్మిదేవి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ చిత్రంలో కొత్తవారు ఇతర పాత్రలను ధరిస్తున్నారు.

"ఆ ఒక్కటి..... అడక్కు"

పై పేరు ఎ.వి.యం వారు రాజేంద్రప్రసాద్‌తో నిర్మించే చిత్రానిది. దీనికి ఇ.వి.వి. సత్యనారాయణ దర్శకుడు. ఇది కాక తమిళంలో రజనీకాంత్ హీరోగా ఉదయ కుమార్ దర్శకత్వంలో నిర్మిస్తున్న "జిల్లా కలెక్టర్" చిత్రాన్ని తెలుగులో ఒక ప్రముఖ హీరోతో ఎ.వి.యం. సంస్థ పునర్నిర్మిస్తుంది. ఈ రెండు చిత్రాలకూ ఇళయరాజా సంగీత దర్శకుడు. మొదటి చిత్రంలో రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య, బ్రహ్మానందం, బాబూమోహన్, కల్పనారాయ్, రాధా కుమారి, నిర్మల, ప్రశాంతి, శ్రీలత పాత్రధారులు. రాజేంద్రప్రసాద్ సరసన నాయిక ఎవరో త్వరలో తెలుస్తుంది.

సింహపురి

(4 పేజీ తరువాయి)

శ్రీమూర్తి కృష్ణకిషోర్ మాట్లాడారు. బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ శ్రీ శివశాస్త్రి వందనాలు చెప్పారు.

రాజీవ్ సద్భావన వ్యాసరచన పోటీ

నెల్లూరు, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రాజీవ్ గాంధి తొలి వర్ధంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు జరగనున్నాయి. 'జాతీయ సమగ్రత ద్వారా నవభారత నిర్మాణం - ఎదుర్కొంటున్న సమస్యలు' అనే అంశంపై హైస్కూలు నుంచి, యూనివర్సిటీ వరకు అందరు విద్యార్థులూ వ్యాసాలు వ్రాయవచ్చు. బహుమతులు జాతీయ స్థాయిలో వుంటాయి. పోటీ జరిగే తేది 17; స్థలం కస్తూరిబా కళాక్షేత్రం.

★

శ్రద్ధాంజలి



జననం : 1911





మరణం : 1992

శ్రీ తిక్కవరపు బాబురెడ్డి గారు

4.5.1992 తేది సోమవారం ఉదయం పరమపదించినారు.
వారికి దైవ సన్నిధిలో చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

పెద్దకర్మ **14.5.1992** తేది గురువారం
శ్రీ టి. సుబ్బరామి రెడ్డి గారి స్వగృహం, రోడ్ నెం. 1, బంజారా హిల్స్, హైదరాబాదు - 500 034. నందు జరిగినది. బంధుమిత్రులు తెలియగోరుతాము.

ఇట్లు

శ్రీమతి టి. రుక్మిణమ్మ (భార్య)

కుమారులు

టి. చంద్రశేఖర రెడ్డి
టి. రాజగోపాల రెడ్డి, కాంట్రాక్టర్
టి. సుబ్బరామి రెడ్డి, ఛైర్మెన్ (టి.టి.డి. బోర్డ్)
శ్రీమతి జి. సులోచన (కుమార్తె)

కోడళ్లు

శ్రీమతి టి. ఊర్మిళ
శ్రీమతి టి. రాజేశ్వరి
శ్రీమతి టి. ఇందిర
జి. శ్రీనివాసులు రెడ్డి (అల్లుడు)

మనుమలు

టి. వెంకట్రామ రెడ్డి
టి. వి. రవిరెడ్డి
టి. ఉత్తమ్ రెడ్డి
టి. పి. సందీపు రెడ్డి

మనుమరాండ్రు

శ్రీ మతి టి. ఉమ
శ్రీ మతి టి. అపర్ణ

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET printing at Nayagara Books Pvt. Ltd. Nellore